

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

బాలయ్య అన్ స్టాపబుల్‌గా
## ముందుకు సాగాలి
50 ఏళ్ల సినీ ప్రస్థానంపై
సీఎం చంద్రబాబు అభినందనలు

బాల మామయ్యా..
## సరిలేరు నీకెవరయ్యా!
- మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

- వివరాలు 10 లో..

వినాయక మండపాల
అనుమతులకు
## ప్రత్యేక వెబ్‌సైట్
- మంత్రి లోకేష్ వెల్లడి

- వివరాలు 3 లో..



హరిత యజ్ఞం..
# మన సంకల్పం

- పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం
- 50 శాతం పచ్చదనం వస్తేనే నిజమైన స్వర్ణాంధ్రప్రదేశ్
- మొక్క లేకపోతే మానవ మనుగడే లేదు
- చెట్టు లేకపోతే జీవరాశుల చరిత్రే ఉండదు
- 175 నియోజకవర్గాల్లో నగర వనాల ఏర్పాటు
- నీటి వనరులు, సహజ వనరులను పరిరక్షిస్తాం
- ప్రకృతి ప్రజల ఆస్తి, కాపాడుకోవాలి
- ప్రతి ఒక్కరూ ఏడాదికి రెండు మొక్కలైనా నాటాలి
- అడవిలో కాలు పెడితే ఎర్రచందనం స్మగ్లర్ల సంగతి తెలుస్తాం
- వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2 లో



## గత ప్రభుత్వంలో అంపశయ్యపై వైద్యరంగం

- నీతిఆయోగ్ ర్యాంకింగ్స్‌లో దిగజారిన ప్రమాణాలు
- వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి
- ఐదు మెడికల్ కళాశాలల నిర్మాణాలనూ గాలికొదిలేశారు
- వాటిల్లో బోధన సిబ్బంది కొరత, అరకొర వసతులు
- ఫలితంగా ఈ ఏడాది ప్రవేశాల నిరాకరించిన ఎన్ఎంసీ

- వివరాలు 9 లో..



## అందరి సమక్షంలో తనిఖీలు కనిపించని కెమెరాలు

- గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో సద్దుమణిగిన వివాదం

## గుడ్లవల్లేరు ఘటనపై దర్యాప్తు ఆగదు

సమగ్ర విచారణ కొనసాగుతుంది: సీఎం చంద్రబాబు

- వివరాలు 8 లో..

## ముగ్గురు ఐపీఎస్‌లపై జెత్వానీ ఫిర్యాదు

- వాంగ్మూలం నమోదు

- వివరాలు 9 లో..

## దేశానికే ఆదర్శంగా రాష్ట్ర పాఠశాలలు

తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేష్



- సౌకర్యాల కల్పనలో పాఠశాల విద్యాకమిటీలు భాగస్వామ్యం వహించాలి
- ఇకపై ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్, సైన్స్‌ఫేర్‌లను నిర్వహిస్తాం
- భీమిలి కస్తూరిబా స్కూలులో మంత్రి లోకేష్ ఆకస్మిక తనిఖీ
- స్కూలులో సౌకర్యాలపై విద్యార్థినులను ఆరాతీసిన వైనం

5 లో

## గెలుపులో అందరి భాగస్వామ్యం ఉంది

- ఓర్పు, సహనంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలి
- విశాఖ కార్పొరేటర్ల సమావేశంలో మంత్రి నారా లోకేష్

10 లో

ఉన్మాది చేతిలో కుమార్తెను కోల్పోయాను,
## న్యాయం చేయండి

- భూమి కబ్జా చేసి చంపుతామని బెదిరిస్తున్నారు
- అమెరికాలో అరెస్టయిన కుమారుడిని దేశానికి తీసుకురండి
- విశాఖలో మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు వినతుల వెల్లువ



- వివరాలు 7 లో..

సమస్యల పరిష్కారంతో
## ప్రభుత్వంపై నమ్మకం



- ప్రజా వినతుల కార్యక్రమానికి స్పందన
- ప్రజల రక్తం తాగిన దుర్మార్గులు వైసీపీ నేతలు
- దళితులు, పేదల భూములనూ కబ్జా చేశారు
- బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తాం
- మంత్రి టి.జి.భరత్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు

12

## వైసీపీ బాధితులం.. న్యాయం చేయండి



- సీఎం చంద్రబాబుకు వినతుల వెల్లువ
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ముఖ్యమంత్రి

- వివరాలు 4 లో..

## మియావకీ విధానంలో వనాల అభివృద్ధి

- తక్కువ విస్తీర్ణంలో తక్కువ ఖర్చుతో పచ్చదనం పెంపు
- మొక్కలను పెంచడం, సంరక్షించడం అలవాటుగా తీసుకోవాలి
- రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే బాధ్యత తీసుకుందాం
- వనమహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

11







# హరిత యజ్ఞం..

# మన సంకల్పం

- పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం
- 50 శాతం పచ్చదనం వస్తేనే నిజమైన స్వర్ణాంధ్రప్రదేశ్
- మొక్క లేకపోతే మానవ మనుగడే లేదు
- చెట్టు లేకపోతే జీవరాశుల చరిత్రే ఉండదు
- 175 నియోజకవర్గాల్లో నగర వనాల ఏర్పాటు
- నీటి వనరులు, సహజ వనరులను పరిరక్షిస్తాం
- ప్రకృతి ప్రజల ఆస్తి, కాపాడుకోవాలి
- ప్రతి ఒక్కరూ ఏడాదికి రెండు మొక్కలైనా నాటాలి
- అడవిలో కాలు పెడితే ఎర్రచందనం స్మగ్లర్ల సంగతి తేలుస్తాం
- వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): "హరితాంధ్ర కోసం అడుగేద్దాం.. ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం" అన్న సమున్నత లక్ష్యంతో భవిష్యత్‌లో రాష్ట్రంలో 50 శాతం విస్తీర్ణం మేర పచ్చదనం పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇచ్చారు. వనమహోత్సవం-2024 సందర్భంగా శుక్రవారం మంగళగిరి ఎయిమ్స్ వద్ద ఎకో పార్కులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనమహోత్సవంలో పాల్గొన్న చిన్నారుల చేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిజ్ఞ చేయించారు. చిన్నారుల భవిష్యత్తే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళు తుందని, ఈ నేపథ్యంలోనే వన మహోత్సవ ప్రతిజ్ఞ చిన్నారుల చేత చేయించామని ముఖ్యమంత్రి అన్నారు. అందరం హరిత యజ్ఞంలో పాలుపంచుకుందాం.. ప్రతి ఇల్లు, ప్రతి ఊరు పచ్చదనంతో సింగారిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఇక నుంచి ఎక్కువ మొక్కలు నాటిన వారిని గుర్తించి అలాంటి వారికి ఆగస్టు 15, జనవరి 26 న అవార్డులు అందించి ప్రోత్సహిస్తామని సభాముఖంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు పర్యావరణంపై మక్కువ ఎక్కువన్నారు. అందుకనే పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చెట్లు నాటాడు. ఎందరికో స్ఫూర్తిగా నిలిచాడు. నేడు రాష్ట్రం మొత్తం బాధ్యత తీసుకున్నాడు. అందరం ఆక్సిజన్ తీసుకుంటాం, కానీ ఆక్సిజన్ ఇచ్చే చెట్టును మాత్రం పెంచాలని ఆలోచించటం లేదన్నారు. కనీసం సంవత్సరానికి ఒక్కొక్కరు ఒక్కొక్కటి లేదా రెండు చెట్లు నాటితే దాదాపు 10కోట్ల చెట్లు అవుతాయని తెలిపారు. ఈ ఏడాది లక్ష్యం ఒక కోటి చెట్లు నాటడమని, ఇది ఒక ఉద్యమంలా తీసుకోవాలని తెలిపారు. తాను 30,40 సంవత్సరాల నుండి రాజకీయ నాయకుడిగా, ముఖ్యమంత్రిగా మొక్కల పెంపకం కార్యక్రమానికి పెద్దపీట వేశానని గుర్తుచేశారు. తన మనస్సుకు దగ్గరుండే కార్యక్రమం వన మహోత్సవం అన్నారు. ఒకప్పుడు పాఠశాలల్లో గార్డెనింగ్ ఉండేది. కానీ నేడు అసలు గార్డెనింగ్ అన్నదే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ చిన్నప్పుడు స్కూల్‌కు వెళ్లి దగ్గరలోని బావుల్లోని నీరు తెచ్చి మొక్కలకు పోసేవాళ్లమని తెలిపారు. ఈ సందర్భంగా మీరు ఎంత మంది మొక్కలకు నీళ్లు పోస్తున్నారని చిన్నారులను నేరుగా ప్రశ్నించారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం వస్తే అదే నిజమైన స్వర్ణాంధ్రప్రదేశ్ అని ఉద్ఘాటించారు. ఒకప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించాము. అప్పట్లో అదొక విప్లవం. ఆ తరువాత ఇంకుడు గుంతలను ప్రోత్సహించాం. అప్పుడు చాలా మంది నవ్వుకున్నారు. పడే ప్రతి వర్షపు చినుకును భూగర్భజలాలుగా మార్చాలి. భూమినే జలాశయంలా మార్చినప్పుడు ఇబ్బందులనేవి ఉండవన్నారు. గతంలో అడవులు చుట్టూ కందకాలు తవ్వించాము. అక్కడ పడిన వర్షపు నీరు కందకాల్లోకి చేరుతుంది. కందకాల మధ్యలో చెక్ డ్యాంలు కట్టించాం. దీంతో నీరు ఎక్కడికక్కడ నిలిచి భూగర్భంలోకి వెళ్లి చుట్టూ పక్కల భూగర్భజలాలు పెరుగుతాయి. అంతటి మంచి కార్యక్రమాలు నాడు చేశామని గుర్తుచేశారు. మంగళగిరి ఎకో పార్క్, ఎయిమ్స్, బెటాలియన్ ఇవన్నీ అమరావతి రాజధాని నడిబొడ్డున ఉండటం గర్వకారణమన్నారు. ఎకో పార్కును చూస్తుంటే ఎటు చూసినా పచ్చదనం అలుముకుని సుందరంగా, కళ్లకు ఇంపుగా ఉంది. ఇక్కడే ఉండిపోవాలని అనిపిస్తోంది. మనస్సు ఆహ్లాదంగా ఉందన్నారు. ప్రతి రోజూ ఉదయం పార్క్ లో 300 మంది వాకింగ్ చేస్తున్నారు. వారి సంఖ్య 3వేలు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు.

## చెట్లతోనే మనుగడ

అమరావతి ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో హైదరాబాద్‌లో అన్నీ గుట్టలు, కొండలు.. అలాంటి సమయంలో చెట్లు పెంచాం, రోజుకు లక్ష నుంచి 5 లక్షల వరకు మొక్కలు నాటాం. దీంతో నేడు ప్రపంచంలోనే హైదరాబాద్ గ్రీన్ సిటీగా గుర్తింపు పొందిందని వివరించారు. 2014లో మిషన్ హరితాంధ్రప్రదేశ్ కు శ్రీకారం చుట్టాం. అప్పుడు 50 శాతం పచ్చదనం రావాలని లక్ష్యం పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం రావాలంటే 26 జిల్లాల్లోనూ మొక్కలు పెంచే కార్యక్రమం ఉద్యమంలా చేపట్టాలి. అందుకనే డ్రోన్‌ల ద్వారా విత్తనాల బంతులను చల్లి మొక్కలు పెరిగేలా కృషి చేస్తాం. తక్కువ ఖర్చుతో ఎక్కువ చెట్లు పెంచే కార్యక్రమానికి మనందరం శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో నగర వనాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. అక్కడ జపనీస్ టెక్నాలజీతో మియావకీ అనే కార్యక్రమం ద్వారా ఒక హెక్టార్‌లో మొక్కలు నాటి ఆదర్శంగా తీర్చిదిద్ది, ఆసక్తి ఉన్న వాళ్ల ద్వారా ఉద్యమంలా ముందుకు తీసుకువెళతామన్నారు. సరేగా నిధులను మియావాకి కి కలపడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చన్న ఉప ముఖ్యమంత్రి సూచన చాలా బాగుందని ప్రశంసించారు. నేడు నదులు, వాతావరణం ఒకటేమిటి అన్ని విధాల కాలుష్యం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క అడవులను నరికి వేస్తున్నాం. మరికొంత మంది కాలువలను, చెరువులను కబ్జా చేస్తున్నారు. పట్టణాలు పెరిగిపోతుండటంతో మొత్తం కాంక్రీట్ మయమైపోతోంది. దీంతో పర్యావరణ పరంగా పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. దీనివలన కరువు, కాటకాలు, భారీ తుఫాన్‌లు వస్తున్నాయి. అంతేకాకుండా ఇటీవల క్లౌడ్ బరస్ట్ జరుగుతోంది. అంటే ఒకే ప్రాంతంలో కుండపోత వర్షం కురవడం. ఇదే కేరళలో కూడా జరిగింది. ఇవన్నీ తప్పించుకోవాలంటే మొక్కలు నాటడమే పరిష్కారమని సీఎం చంద్రబాబు సూచించారు.

## పర్యావరణ సమతుల్యత ముఖ్యం

అమరావతిని సుందర రాజధానిగా తీర్చిదిద్దుతాం. బ్లూ అండ్ గ్రీన్ కాన్సెప్ట్ తో ముందుకు వెళుతున్నాము. రాజధాని ప్రాంతంలో 51 శాతం చెట్లు ఉంటాయి. పార్క్ లు ఉంటాయి. గత ప్రభుత్వం మాత్రం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే వ్యక్తులను ప్రోత్సహించి వారికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీట్లు కూడా ఇచ్చింది. ఇక సహజ వనరుల దోపిడి చూస్తే రూ.19వేల కోట్ల మేర దోపిడీకి పాల్పడ్డారు. ఇసుక సంగతికి వస్తే పెద్ద ఎత్తున దొంగ రవాణా చేశారు. ప్రకృతి మనకు అన్నీ ఇచ్చింది. నీళ్ల, గాలి, సకాలంలో వర్షాలు, భూగర్భంలో సహజ వనరులు ప్రకృతి ఇస్తే వాటిని కూడా దోచుకుని చివరకు కొండలను సైతం తవ్వేపడేశారు. విశాఖలో రుషికొండను తవ్వి రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారు. నాటి పాలకుల ఆలోచన విధానం అలా ఉంది. గత పాలకులు ఇక్కడికి వచ్చి ఉంటే ఇక్కడ చెట్లు మొత్తం కొట్టేయించేవారు. కానీ మేము మొక్కలు నాటుతాం కానీ చెట్లను నరకం. ఎవరినీ నరకనీయం. ఇది మా సిద్ధాంతం. బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన రవ్వలకొండను సైతం గత పాలకులు తవ్వేపడేశారు. అంతటి దుర్మార్గమైన పాలన చేశారు. శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు విధ్వంసం చేశారు. కొలంబియాలో ప్లాబ్లో ఎస్కోబార్ అనే నాయకుడు డ్రగ్స్ వ్యాపారం చేసి వందలు వేల కోట్లు సంపాదించి, ఆ సొమ్ముతో రౌడీయిజం చేసి, ప్రజలను భయభ్రాంతులను చేసిన విషయం గుర్తుకువస్తోంది. గత పాలకుడు.. ఎస్కోబార్ లాగే ఉన్నాడు. స్వేచ్ఛగా బతకలేని పరిస్థితి రాష్ట్రంలో సృష్టించారు. రౌడీ పాలన దెబ్బకు ప్రజలు భయపడిపోయేవారు. ఇప్పుడు మనకు స్వేచ్ఛ వచ్చింది. అలాంటి వారు మళ్లీ వస్తే రాష్ట్రం సర్వనాశనమైపోతుంది. భవిష్యత్ అంధకారమవుతుంది. వ్యవస్థలు ఎంతలా నాశనం అయిపోయాయంటే బాంబేకు చెందిన సినీనటి కాదంబరిని.. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన పోలీసులే భక్షకులుగా మారి ఇబ్బందులు పెట్టారు. రాష్ట్రంలో మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమంలా చేపడతాం. నదులు అనుసంధానం చేసి

- (మిగతా వివరాలు 3 లో)



చైతన్యరథం

# హరిత యజ్ఞం.. మన సంకల్పం

(2వ పేజీ తరువాయి)

రాష్ట్రంలో కరువు అనే మాట లేకుండా ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యత మాదే, అలాగే పోలవరం పూర్తి చేసే బాధ్యత మాదే. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు పడ్డాయి. జలశయాలన్నీ నిండుకుండలా దర్శనమిస్తున్నాయి. ఇదే భవిష్యత్తు మార్పుకు శుభసూచకం. ఒకప్పుడు విద్యుత్ ఎక్కడో ఉత్పత్తి జరిగేది, కాని నేడు మీ స్కూల్ లోనే, మీ ఇంట్లోనే, మీ పొలంలోనే సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని ఉత్పత్తి చేసుకోవచ్చు. మా తరంలో స్కూల్ కైనా, ఎక్కడికైనా నడిచివెళ్లేవాళ్లం. మీ తరం అదృష్టవంతులు ఎక్కడికి వెళ్లాలన్నా ఎలక్ట్రిక్ సైకిల్ అందుబాటులోకి వచ్చాయి. భవిష్యత్‌లో మరిన్ని మార్పులు వస్తాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ అన్నింటి ద్వారా పొల్యూషన్ లేని గ్రీన్ కరెంట్ ను ఉత్పత్తి చేస్తాం. దీంతో మీకు ఉపాధి, ఉద్యోగ కల్పన జరుగుతుంది. తద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. ఖనిజ సంపదను ఎవ్వరిని దోచుకోనివ్వం, ఇసుకను ఉచితంగా ఇస్తాం. జీవవైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. దేశమంటే అడవులు, జంతువులు, పక్షులు, జల వనరులు అన్నీ కలిస్తేనే సమతుల్యత ఉంటుంది. గాలి లేకపోతే మానవ మనుగడే లేదు. చెట్లు లేకపోతే జీవరాశుల చరిత్రే ఉండదు. ఈ రెండూ కాపాడుకోకపోతే మనం మనుషులమే కాదు. మన భవిష్యత్ కోసం పర్యావరణ సమతుల్యత కోసం పాటుపడాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.



## ప్రకృతిని కాపాడుకోవాలి

జీవవైవిధ్యానికి మన రాష్ట్రం చిరునామాగా నిలవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. 13 వన్యప్రాణ సంరక్షణ కేంద్రాలు, 3 నేషనల్ పార్క్‌లు, 2 జూలాజికల్ పార్క్‌లు, ఒక టైగర్ పార్క్, ఎలిఫెంట్ శాంక్చ్యురీ.. ఇవన్నీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. నాగార్జున సాగర్-శ్రీశైలం మధ్యలో 5300 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద టైగర్ శాంక్చ్యురీ వస్తుంది. అడవులను ఎవరైనా విధ్వంసం చేస్తే వదిలిపెట్టం, ఇకపై ఎర్రచందనం స్మగ్లర్ల ఆటలు సాగవు. అవసరమైతే డ్రోన్ పర్యవేక్షణతో వారి ఆగడాలను అరికడతాం. అడవికి హాని తలపెట్టేందుకు ఎవరైనా అడుగుపెడితే అదే వారికి చివరి రోజు అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు కావాలంటే మొక్కలు పెంచాలి. ప్రకృతి ప్రజల ఆస్తి దానిని అందరం కాపాడుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 32 కమ్యూనిటీ ఆధారిత ఎకో టూరిజం కేంద్రాలను సిద్ధం చేస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో 175 నగర వనాలను పెంచుతాం. 2047 కి ఏపీ నెంబర్ వన్ స్టేట్ గా ఉండాలి. చిన్నారుల భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుంది. సాధారణ కుటుంబాలకు చెందిన చిన్నారులు సైతం పెద్ద స్థాయిలో ఉండాలంటే సంకల్పం కావాలి, సంకల్పం చేసుకుని, అనుకున్న లక్ష్యం కోసం పాటుపడండి. మౌలిక వసతులతో పల్లెల్లో వెలుగులు నింపుతాం. పథకాలతో జీవన ప్రమాణాలు పెంచుతాం. పెట్టుబడులు తెస్తాం. యువతకు భరోసా ఇస్తాం. సంపద కొందరి వద్దే ఉండటం కాదు.. పేదరికం లేని సమాజం తీసుకురావడానికి కృషి చేస్తాం. ఇలా చేయాలంటే నాలెడ్జి ప్రాముఖ్యతను గుర్తించాలి. నాలెడ్జి ఎకానమితో అద్భుతాలు సృష్టించవచ్చు. మా ఆలోచన హరితాంధ్రప్రదేశ్.. మా ఆశయం స్వర్ణాంధ్రప్రదేశ్. చిన్నారులందరూ మొక్కలు నాటుతామని, వాటిని సంరక్షిస్తామని సంకల్పం చేసుకోవాలి. చిన్నారులు మీరు నాటిన మొక్కకు మీ అమ్మ పేరు పెట్టండి, కన్నతల్లి మనకు జన్మనిచ్చింది. ఆ తల్లి రుణం తీర్చుకోడానికి ఒక మొక్క నాటుతాం అని నిర్ణయం తీసుకోవాలి. గత పాలకుడు పట్టాదారు పుస్తకాలపై తన ఫోటో వేసుకున్నాడు. ఇప్పుడు అలా ఉండదు. రాష్ట్ర భవిష్యత్తు మీ యువత చేతుల్లో ఉంది. మీకు సహకారం అందించే బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని సీఎం చంద్రబాబు ప్రసంగం ముగించారు. కార్యక్రమం చివరల్లో వ్యాఖ్యాత ఏకే సుజాత.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కృష్ణార్జునులతో పోల్చడంతో సరదాగా నవ్వుకున్నారు. ఈ దృశ్యం పలువురిని ఆకట్టుకుంది..

## చీకటి నుంచి వెలుగువైపు: పెమ్మసాని

కేంద్రమంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ మనం ఒక విత్తనం నాటినప్పుడు విత్తనం భూమిలో చీకటిలో ఉంటుంది. అన్నింటినీ చీల్చుకుని బయటకు వస్తుంది. ఇది మన జీవితానికి ఒక పోలిక. చెట్టు సూర్యుడి వైపు ఎదుగుతుంది. అంటే ప్రగతి వైపు, కాంతి వైపు వెళుతుంది. ఆటుపోట్లను తట్టుకుని నిదానంగా వెళుతుంది. జీవితం కూడా అలాంటిదే. చెట్ల వేర్లు బాగా విస్తరిస్తాయి. కనపడవు కాని చెట్టును బలంగా నిలబెడుతాయి. అలాగే మన వెనకుండే వారిని ఎప్పుడూ మరవ కూడదని హితవు పలికారు.

కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఏసురత్నం, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, అటవీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంతరాము, అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, ఇతర ఉన్నతాధికారులు, శాఖాధికారులు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## వినాయక మండపాల అనుమతులకు ప్రత్యేక వెబ్‌సైట్

**- మంత్రి లోకేష్ వెల్లడి**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతుల కోసం ప్రత్యేక వెబ్ సైట్ రూపొందించినట్టు రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా జరగబోతున్న వినాయక చతుర్థి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్విహించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. వినాయచవితి సందర్భంగా ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాల నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనుమతుల కోసం ప్రత్యేక వెబ్ సైట్ రూపొందించాము. https://ganeshutsav.net ద్వారా వినాయక మండపాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులన్నీ సింగిల్ విండో విధానంలో ఇచ్చేలా ఏర్పాట్లు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా గణేష్ ఉత్సవాల నిర్వాహకులు ఈ వెబ్ సైట్‌ను ఉపయోగించుకోవాలని ఒక ప్రకటనలో మంత్రి లోకేష్ సూచించారు.

## మొక్కలు పెంచటం ప్రతి ఒక్కరు సామాజిక భాధ్యతగా భావించాలి

**- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



పంగులూరువారిపాలెం (చైతన్యరథం): జీవకోటి రాశుల మనుగడకు మొక్కలే జీవనాధారమని, మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాల ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నా రు. శుక్రవారం నాడు ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, పంగులూరువారి పాలెంలో వనమహోత్సవం కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నేతలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... మొక్కలను మనం కాపాడితే అవి మనల ను కాపాడతాయని అన్న సంగతి ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. సహజవనరులు, అడవులను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. గత ఐదేళ్లలో ముఖ్యమంత్రిగా జగన్ వెళ్లిన ప్రతి ప్రాంతంలో చెట్లలను విపరీతంగా నరికేశారు. పర్యావరణంలో మొక్కలు లేకపోతే మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది.రానున్న ఐదేళ్లలో ఏపీని గ్రీన్ ఏపీగా మార్చేందుకు ప్రతి ఒక్క పౌరుడు తమ వంతు బాధ్యతగా మొక్కలు పెంచేందుకు ముందుకురావాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పారిశుధ్యం కోసం రూ.5లక్షల విలువైన ట్రాక్టర్ ను బహుకరించిన సీ ఫుడ్స్ యజమాని రామారావుని మంత్రి, టీడీపీ నేతలు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఒంగోలు జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు రవి, పంగులూరి గోవిందయ్య, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీని విజయవంతం చేయాలి

**స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తెల్లవారుజామున ఆరు గంటల నుంచే నిర్వహించాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. సెప్టెంబరు 1న ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఆగస్టు 31న రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుందని తెలిపారు. అధికారులతో సమన్వయం చేసుకుని కూటమి మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వైసీపీ బాధితులం.. న్యాయం చేయండి

## సీఎం చంద్రబాబుకు వినతుల వెల్లువ | టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ముఖ్యమంత్రి

అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతల బాధితులు పలువురు తమకు న్యాయం చేయాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును వేడుకున్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం ప్రజల నుండి వినతులు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారినుంచి వినతులు స్వీకరించిన సీఎం సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. పలువురు అభాగ్యులకు అభయం ఇవ్వడంతో పాటు ఆర్థిక సాయం కూడా అందించారు. పలువురు వైసీపీ బాధితులు తమ సమస్యలను సీఎం చంద్రబాబు కు తెలిపి సాయం కోరారు.

తమ పొలాన్ని వైసీపీ నేతలు ఆక్రమించుకున్నారని, తనకు న్యాయం చేయాలని సీఎంకు కడప జిల్లా, కొట్టాల గ్రామానికి చెందిన బత్తుల కృష్ణయ్య ఫిర్యాదు చేశాడు. తాను పొలంలోకి అడుగు పెడితే చంపేస్తామని వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని, తన పొలం తిరిగి తనకు వచ్చేలా చేయాలని కృష్ణయ్య కోరారు. తనకున్న రెండు సెంట్లు స్థలాన్ని వైసీపీ అండతో కొంతమంది ఆక్రమించుకున్నారని కాకినాడ రూరల్ మండలం, కరపకు చెందిన దారపు మణికుమారి అనే మహిళ.. సీఎంకు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ప్రత్యక్షంగా 10,500 మంది, పరోక్షంగా 5,000 కుటుంబాలకు ఉపాధి కలిగించే మీ సేవా కేంద్రాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మీ - సేవా ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు.. సీఎంకు వివరించారు. మీ సేవా కేంద్రాలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలని సీఎంను కోరారు. గొల్లపూడికి చెందిన కొల్లా వెంకట్ అనే వ్యక్తి అన్న క్యాంటీన్‌కు రూ.1 లక్ష విరాళంగా ఇవ్వగా ముఖ్యమంత్రి అయనను అభినందించారు.





















# దేశానికే ఆదర్శంగా రాష్ట్ర పాఠశాలలు

## తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేష్



- సౌకర్యాల కల్పనలో పాఠశాల విద్యాకమిటీలు భాగస్వామ్యం వహించాలి
- ఇకపై ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్, సైన్స్‌ఫేర్‌లను నిర్వహిస్తాం
- భీమిలి కస్తూరిబా స్కూలులో మంత్రి లోకేష్ ఆకస్మిక తనిఖీ
- స్కూలులో సౌకర్యాలపై విద్యార్థినులను ఆరాతీసిన వైనం

విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలోని పాఠశాలలను దేశానికు అదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖ జిల్లా భీమిలిలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాన్ని మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. 10వ తరగతి క్లాస్‌రూమ్‌ను సందర్శించి అక్కడ పాఠ్యాంశాల బోధన, సౌకర్యాలపై విద్యార్థినులను ఆరాతీశారు. తరగతి గది వెలుపలే చెప్పులు వదిలి మంత్రి లోకేష్ లోపలికి వెళ్లారు. క్లాస్ టీచర్లను గౌరవిస్తూ తమ పక్కనే కూర్చొని వివరాలు చెప్పాలని విద్యార్థినులను కోరారు. పరీక్షలు ఏ లాంగ్వేజిలో సులభతరంగా ఉన్నాయని అడిగారు. తెలుగులో మాట్లాడటం సులభంగా ఉంటుంది, అయితే పరీక్షలు ఇంగ్లీషులోనే రాస్తున్నామని విద్యార్థినులు తెలిపారు. ఎలక్ట్రానిక్ బ్లాక్ బోర్డు ఉపయోగకరంగా ఉందా అని ఆరా తీశారు. వెనుకబడిన విద్యార్థినుల కోసం పాఠశాలలో ఏర్పాటుచేసిన రెమిడియల్ క్లాస్ రూమ్‌ను మంత్రి సందర్శించారు. అక్కడ ఏర్పాటుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను పరిశీలించారు. మీ డ్రీమ్స్ ఏమిటి? జీవితంలో ఎటువంటి లక్ష్యాన్ని చేరుకోవాలని అనుకుంటున్నారని విద్యార్థినులను ప్రశ్నించిన మంత్రి, ఒక లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుంటే సాధించేవరకు వదలకూడదని ఉద్బోధించారు. ఈ స్కూలు నుంచి ఇద్దరు విద్యార్థినులు ఐఐటిలో సీట్లు సాధించడంపై మంత్రి అభినందించారు.విద్యార్థినులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా సర్వశిక్ష అభియాన్ ఏపీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఇక్కడకు సమీపంలోని పద్మ నాభం కెజిబివి స్కూలులో స్టూడెంట్ - టీచర్ మెటీరియల్, స్టోరీ టెల్లర్,మైండ్ గేమ్స్ తయారు చేసి రాష్ట్రవ్యాప్తంగా 352 స్కూళ్లకు పంపుతున్నామని చెప్పారు. ఇప్పటి వరకు పాఠ్యాంశాలకు సంబంధించి 2వేల వీడియోలు తయారుచేశామని తెలిపారు. తర్వాత ఇన్నొవేషన్ క్లాస్ రూమ్‌ను మంత్రి సందర్శించారు. అక్కడ భారత రక్షణ పరికరాలకు సంబంధించిన చిత్రాలను విద్యార్థినులు ప్రదర్శించారు. ఆయా పరికరాల విశిష్టత ఏమిటని విద్యార్థినులను ప్రశ్నించి మంత్రి లోకేష్ సమాధానాలు రాబట్టారు. ఇక్కడ మంచి లైబ్రరీ ఏర్పాటు చేశారంటూ సంతృప్తి వ్యక్తంచేశారు. రెడ్డీ ల్యాబ్స్ వారు అందజేసిన కెమికల్స్‌ను పరిశీలించారు. అవి ఏమేరకు ఉపయోగ కరంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. లోకల్ ఫర్ వోకల్ పేరుతో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను మంత్రి లోకేష్ సందర్శించారు. స్థానిక ఉత్పత్తులను ప్రపంచా నికి పరిచయం చేయడమే తమ లక్ష్యమని విద్యార్థినులు తెలిపారు. కెజిబివిలో బోధనా పద్ధతులు, సౌకర్యాలను ప్రిన్సిపాల్ కుమారి గంగ మంత్రికి వివరించారు. విద్యార్థినులతో కలిసి మంత్రి లోకేష్ ఫోటో దిగారు.

### మంత్రి దృష్టికి విద్యార్థినుల సమస్యలు

చివరిగా స్కూలు డార్మెటరీని మంత్రి లోకేష్ సంద ర్శించారు. అక్కడ సౌకర్యాలపై విద్యార్థినులను ఆరా తీశారు. టాయ్ లెట్స్‌ను పరిశీలించారు. విద్యార్థినులు సమస్యలు చెబుతూ తమకు ల్యాబ్ కెమికల్స్, కంప్యూ టర్ ల్యాబ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్లేగ్రౌండ్ చిన్నదిగా ఉందని, పెద్ద ప్లేగ్రౌండ్ సౌకర్యం కల్పించాల న్నారు. స్కూలుకు వచ్చే అప్రోచ్ రోడ్డు సరిగా లేదు, రహదారి సౌకర్యం కల్పించాలి. డార్మెటరీలో బెడ్స్ లేక ఇబ్బంది పడుతున్నాం.హెల్త్ కిట్స్ అందించాలి. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అట్యా-పాట్యాలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు వెళ్తున్నాం. సౌకర్యాలు కల్పిస్తే మరింత ప్రతిభ కనబరుస్తాం. క్రికెట్‌లో గుజరాత్ వెళ్లి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నామని విద్యార్థినులు చెప్పగా, మంత్రి లోకేష్ వారిని అభినందించారు. ఇకపై రాష్ట్రంలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ కాంపిటీషన్స్, స్పోర్ట్స్ మీట్, సైన్స్ ఫేర్ నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థినులకు అవసరమైన క్రీడా పరికరాల కిట్స్ కూడా అందజేస్తామని తెలిపారు. భీమిలి కస్తూరిబా స్కూలులో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తాం. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.







### విద్యాకమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలి

ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాల మెరుగుదల, సౌకర్యాల కల్పనలో విద్యా కమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలని మంత్రి లోకేష్ కోరారు. భీమిలి కెజిబివి స్కూలు విద్యాకమిటీ సభ్యులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో స్కూళ్లను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం, విద్యా కమిటీలు ఏర్పాటు చేసింది పెత్తనం చేయడానికి కాదు. ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యత పెంచాలి. అన్ని సమస్యలు ఒకేరోజు పరిష్కారం కావు. పాఠశాలల్లో టాయ్‌లెట్స్ నిర్వహణ బాధ్యత మీదేనని చెప్పారు. ప్రత్యేకమైన యాప్ ద్వారా విద్యాకమిటీల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. అయా స్కూళ్ల ర్యాంకింగ్స్‌ను ఆన్‌లైన్‌లో పెడతాం. మన ప్రభుత్వంలో ఏదీ దాపరికం ఉండదు. అన్నీ పారదర్శకంగానే ఉంటాయని అన్నారు. విద్యా కమిటీలు, టీచర్లు, ప్రిన్సిపాల్ సమన్వయంతో పనిచేయాలి. పెండింగ్‌లో ఉన్న ఆయాల జీతాలు, కెమికల్ బిల్స్ చెల్లిస్తామని చెప్పారు. విద్యాకమిటీ చైర్మన్ చందవరపు కుమార్ మాట్లాడుతూ... భీమిలి కెజిబివి స్కూలులో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థినులకు కాస్మొటిక్స్ చార్జీలు సక్రమంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, స్కూలుకు ప్రహరీగోడ ఏర్పాటుచేయాలని విన్నవించారు.







## విద్యార్థుల పురోభివృద్ధిలో

# తల్లిదండ్రులనూ భాగస్వాములను చేస్తాం

- మంత్రి లోకేష్ వెల్లడి
- చంద్రంపాలెం జడ్పీహెచ్ పాఠశాల ఆకస్మిక తనిఖీ
- సమస్యలపై విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి
- మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించి, సరిచేయాలని ఆదేశం



విశాఖపట్నం (చైతన్యరథం): విద్యార్థుల పురోభివృద్ధిలో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విశాఖలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీ దేవి విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.

### నెల్సన్ మండేలా గురించి తెలుసా?

చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వివిధ సెక్షన్లను మంత్రి తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పాఠశాల అని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఐఐటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందారని మంత్రి వారిని ఉత్తేజపరిచారు. విద్యార్థుల



పాఠ్యపుస్తకాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఓ విద్యార్థినిని టెక్స్ట్ బుక్ చూసి ఓ పేరా చదవమన్నారు. ఇంగ్లీషును చదవగలుగుతావా అని సదరు విద్యార్థినిని అడిగారు. దీంతో ఆ విద్యార్థి టెక్స్ట్ బుక్‌లోని ఓ పేరా చదివి వినిపించాడు. చదివి ఏం అర్థం చేసుకున్నావని, అర్థం చేసుకున్నది తెలుగులోనైనా చెప్పాలని మంత్రి సూచించారు. తెలుగులో చదివేందుకు తాను ఇబ్బందులు పడ్డ విషయాన్ని విద్యా ర్థులతో పంచుకున్నారు. పేరాగ్రాఫ్‌లో ఏం అర్థమైందని తరగతిలోని విద్యార్థులను అడిగారు. సదరు పేరాలో ఉన్న సౌతాఫ్రికా అంటే ఏమిటని, నెల్సన్ మండేలా గురించి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. విద్యార్థు లందరూ సౌతాఫ్రికా అంటే ఒక దేశమని చెప్పారు. మనకు జాతిపిత మహాత్మా గాంధీ ఎలానో నెల్సన్ మండేలా కూడా స్వాతంత్ర్య సమరయోధుడని మంత్రి వివరించారు. బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ అంటే ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రోగ్రెషన్‌లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుంటామన్నారు.

### విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి

పాఠశాలలో ఉన్న ఆటస్థలం సరిగా లేదనే విషయాన్ని మంత్రి గుర్తించారు. వర్షంతో నీరు నిలవడాన్ని గమనించారు. క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పాఠశాలలో మెరుగుపర్చాల్సిన సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వచ్చేందుకు మెయిన్ రోడ్డు దాటాల్సి వస్తోందని, ఫ్లైఓవర్ నిర్మించాలని ఓ విద్యార్థి అడిగారు. పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్, పెద్ద లైబ్రరీ నిర్మించాలని మరో ఇద్దరు విద్యార్థులు అడిగారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, ఇంగ్లీషు ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరారు. సైన్స్ ల్యాబ్‌లో ఎక్విప్‌మెంట్స్ ఉన్నాయా, ప్రోగ్రామింగ్ ఎవరైనా నేర్చుకున్నారా, బైజూస్ కంటెంట్ ఎలా ఉంది, టీవీలు పనిచేస్తున్నాయా అని మంత్రి ఆరా తీశారు. ఉపాధ్యాయులు సరిగా పాఠాలు బోధిస్తున్నారా, స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, బూట్ల నాణ్యత ఏవిధంగా ఉందని మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. బాగున్నాయని ముక్తకంఠంతో విద్యార్థులు చెప్పారు.



### మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన మంత్రి నారా లోకేష్

పాఠశాలలో బాలురు, బాలికలు వినియోగిస్తున్న మరుగుదొడ్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఫ్లోర్ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. పాఠశాలలో తాగునీరు అందించడంతో పాటు మరుగుదొడ్లలో నీటి సరఫరా మెరుగుపర్చాలని, బాలికల మరుగుదొడ్లకు సరైన డోర్లు లేవనే విషయాన్ని విద్యార్థినులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులను, ఆయాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది విద్యార్థులకు ఎన్ని మరుగుదొడ్లు ఉన్నాయని ఆరా తీశారు. బాలుర మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. సాధ్యమైనంత త్వరగా మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

### పులిహోరలో కర్రీ గట్టిగా ఉంది

మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి నారా లోకేష్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పులిహోరలో కర్రీ గట్టిగా ఉంటోందని, ఒక్కోసారి పులుపుగా వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లు కావాలా, రాగి జావ కావాలా అని విద్యార్థులను మంత్రి లోకేష్ సరదాగా అడిగారు. తరగతి గదిలో గోడలపై మెటీరియల్ ఎవరు తయారు చేశారని అడిగారు. తామే తయారు చేశామని విద్యార్థులు చెప్పగా.. వెరీగుడ్ అని కొనియాడారు.

భవిష్యత్‌లో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం పాఠశాల ఆవరణలోని ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.







# ఉన్మాది చేతిలో కుమార్తెను కోల్పోయాను,

# న్యాయం చేయండి

- భూమి కబ్జా చేసి చంపుతామని బెదిరిస్తున్నారు
- అమెరికాలో అరెస్టయిన కుమారుడిని దేశానికి తీసుకురండి
- విశాఖలో మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్"కు వినతుల వెల్లువ



విశాఖపట్నం(చైతన్యరథం): ప్రజా కూటమి విజయం తర్వాత మొదటి సారిగా విశాఖలో పర్యటిస్తున్న విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తన రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో వివిధ నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకున్నారు. సమస్యల పరిష్కార వేదికైన "ప్రజాదర్బార్" నిర్వహించి ప్రజల నుంచి నేరుగా విజ్ఞప్తులు స్వీకరించారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి వారితో కలిసి ఫోటోలు దిగారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

ప్రేమించాలంటూ వెంటపడిన ఉన్మాది చేతిలో కుమార్తెను కోల్పోయిన తమ కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని అనకాపల్లి జిల్లా కొప్పగుండుపాలెంకు చెందిన మంత్రి లోకేష్‌కు బద్ది వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

అమెరికాలో విద్యనభ్యసిస్తున్న తమ కుమారుడిని అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారని, ఏం జరిగిందో ఇంతవరకు సమాచారం లేదని విశాఖకు చెందిన ఎ.అప్పలకొండ మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటి పర్యంతమయ్యారు. ఎలాగైనా తమ కుమారుడిని అమెరికా నుంచి దేశానికి తీసుకువచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

వారసత్వంగా సంక్రమించిన భూమిని కబ్జా చేయడంతో పాటు చంపుతామని బెదిరిస్తున్నారని, తమ భూమిని కబ్జారాయుళ్ల నుంచి విడిపించడంతో పాటు ప్రాణరక్షణ కల్పించాలని అనకాపల్లి జిల్లా బంగారయ్యపేటకు చెందిన మాతిరెడ్డి రాజునాయుడు విజ్ఞప్తి చేశారు.

## ఇళ్ల స్థలాలు ఆక్రమించి వైసీపీ నేతలు వేధిస్తున్నారు

బంగారు భూమి ఎస్ఎమ్ఎల్ దెవలపర్ల నుంచి ఇళ్ల స్థలాలు కొనుగోలు చేయగా.. వైసీపీ నేతలు ఆక్రమించి వేధిస్తున్నారని, తగిన న్యాయం చేయాలని విజయనగరం జిల్లా గులివిందడకు చెందిన బాధితులు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు.

ఆంధ్రాయూనివర్సిటీ నాటకరంగ విభాగంలో అతిథి అధ్యాపకునిగా నియమించాలని గజపతినగరం నియోజకవర్గం కొత్తపాలెంకు చెందిన వి.త్రినాథరావు విజ్ఞప్తి చేశారు.

కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని విశాఖకు చెందిన సనపాల మనోజ్ కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థుల ప్రమాణాలకు మించి 9, 10వ తరగతి సీబీఎస్ఈ హిందీ పాఠ్యపుస్తకాలు ఉండటంతో విద్యార్థులు భయపడతున్నారని, 10వ తరగతి హిందీ ప్రస్తుత టెక్స్ట్ బుక్స్‌స్థానంలో పాత టెక్స్ట్ బుక్స్‌ను కొనసాగించాలని నర్సీపట్నంకు చెందిన హిందీ భాష ప్రచార సమితి ప్రతినిధులు కోరారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జీవో నెం.61ను అమలుచేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని దళిత హక్కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

ఉత్తరాంధ్ర జిల్లాల విశ్వవిద్యాలయాలకు ఉత్తరాంధ్ర బీసీ ఆచార్యులనే వైస్ ఛాన్స్‌లర్లుగా నియమించాలని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ప్రతినిధులు కోరారు.

## దాదాపు 2వేల మందిని కలిసి, విన్నపాల స్వీకరణ

విశాఖలోని పార్టీ కార్యాలయంలో దాదాపు 2వేల మందిని ప్రత్యక్షంగా కలిసిన మంత్రి.. వారి నుంచి విన్నపాలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. లోకేష్ రాకతో జిల్లా పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది.





























# అందరి సమక్షంలో తనిఖీలు

# కనిపించని కెమెరాలు

- గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో సద్దుమణిగిన వివాదం
- స్నానాల గదుల్లో రహస్య కెమెరాలున్నాయంటూ విద్యార్థినుల ఆందోళన



అమరావతి,గుడ్లవల్లేరు(చైతన్యరథం): కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాలపై విద్యార్థుల ఆందోళన సద్దుమణిగింది. సీఎం ఆదేశాలతో పోలీసులు గుడ్లవల్లేరు ఘటనపై విచారణ వేగవంతం చేశారు. విద్యార్థినులు, కళాశాల సిబ్బంది, తల్లిదండ్రుల సమక్షంలోనే హాస్టల్ మొత్తం తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ డివైస్‌ను గుర్తించే పరికరంతో హాస్టల్లో అణువణువూ తనిఖీ చేశారు. విద్యార్థినులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది సమక్షంలోనే దాదాపు 4గంటలకు పైగా పోలీసుల తనిఖీలు కొనసాగగా, ఎలాంటి రహస్య కెమెరా లభించలేదు. తమ సమక్షంలోనే జరిగిన తనిఖీల పట్ల సంతృప్తి చెందిన విద్యార్థినులు ఆందోళన విరమించారు. సోమవారం వరకు సెలవులు ప్రకటించి మరోమారు తనిఖీలు చేపడతామని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ లోగా ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని పోలీసులకు మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఆందోళన చేసిన విద్యార్థినులపై ఎలాంటి చర్యలు, కక్షసాధింపు ఉండరాదని కళాశాల యాజమాన్యానికి కొల్లు రవీంద్ర ఆదేశించారు. ఆందోళన చేసిన విద్యార్థినుల పట్ల వేధింపులు ఉంటే ధైర్యంగా తమకు ఫిర్యాదు చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేసి, హాస్టల్లో ఉండేందుకు విద్యార్థినులు అంగీకరించారు.

***అర్ధరాత్రి ఆందోళన***

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాలు పెట్టారంటూ కళాశాలలో గురువారం అర్ధరాత్రి దాటాక విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. బాలికల హాస్టల్ స్నానాల గదుల్లో రహస్య కెమెరాలు పెట్టారని వారు ఆరోపించారు. తెల్లవారుజామున 3.30 గంటల వరకు హైడ్రామా కొనసాగింది. రహస్యంగా చిత్రీకరించిన వీడియోలు విక్రయిస్తున్నాడంటూ బీటెక్ విద్యార్థిపై సహచర విద్యార్థులు దాడికి యత్నించారు. విషయం తెలుసుకుని పోలీసులు కళాశాల హాస్టల్‌కు చేరుకుని విద్యార్థులను అదుపు చేశారు. అనంతరం ఫైనల్ ఇయర్ విద్యార్థి విజయ్‌ను ప్రశ్నించారు. అతడి ల్యాప్‌టాప్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కెమెరా ఏర్పాటులో విజయ్‌కు మరో విద్యార్థిని సహకరిస్తోందంటూ పలువురు ఆరోపించారు. బాలికల హాస్టళ్లలో రహస్య కెమెరా గుర్తించారంటూ 'ఎక్స్' వేదికగా విద్యార్థుల పోస్టులు పెట్టారు. వారం క్రితమే ఘటన వెలుగు చూసినా యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధరరావు కళాశాల వసతిగృహానికి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

***ఎస్పీ ప్రకటనతో..***

గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాలు ఎక్కడా కనిపించలేదంటూ జిల్లా ఎస్పీ గంగాధరరావు చేసిన ప్రకటనపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై విద్యార్థులే కాకుండా ఉపాధ్యాయ సంఘాలు సైతం మండిపడ్డాయి. ఎస్పీ ప్రకటనతో విద్యార్థినులు తమ ఆందోళనను మరింత ఉధృతం చేశారు.

***మంత్రి కొల్లు హామీతో..***

సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు రంగంలోకి దిగారు. విద్యార్థినులతో మంత్రి కొల్లు రవీంద్ర పలు దఫాలుగా చర్చలు జరిపారు. కళాశాల యాజమాన్యంపై తమకు నమ్మకం లేదని, గత మూడు రోజులుగా ఈ సంఘటన తెలిసినప్పటికీ యాజమాన్యం తొక్కి పెట్టిందని, ఈ సంఘటన విషయమై ఫిర్యాదు చేస్తే చర్యలు వుంటాయని కళాశాల యాజమాన్యం బెదిరించినట్లు మంత్రి దృష్టికి విద్యార్థులు తెచ్చారు. తమకు న్యాయం జరగాలని అంతవరకు కళాశాలకు వెళ్ళమని విద్యార్థులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ ఘటనలో వాస్తవాలు వెలికితీసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు మంత్రి కొల్లు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నారని, బాధ్యులైన వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. కళాశాల విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహం వార్డెన్, కళాశాల యాజమాన్యం పైన క్రమశిక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం నాటికి విచారణ పూర్తి చేసి, బాధ్యులను శిక్షిస్తామని వారు హామీ ఇచ్చారు. ఎటువంటి వీడియోలు బయటకు రానీయకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థినులకు రక్షణగా మహిళా పోలీసు టీంను ఏర్పాటు చేశారు. మంత్రి రవీంద్ర హామీలకు అంగీకరించిన విద్యార్థినులు తమ ఆందోళనను విరమించారు. అయితే విచారణ పూర్తయ్యే వరకు తరగతులకు హాజరుకాకూడదని విద్యార్థినులు నిర్ణయించారు.

ఈ ఘటనను స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూడా తీవ్రంగా ఖండించారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎవరూ ఆందోళన చెందవద్దని.. అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాము గురువారం రాత్రి కళాశాలలో జరిగి పరిణామాలపై తాజాగా స్పందించారు.

ఇలాఉంటే ప్రస్తుతం దీనిపై పోలీసులు దర్యాప్తు జరుపుతుండగానే, వైసీపీ సొంత మీడియా, సోషల్ మీడియాలో దుష్ప్రచారం మొదలుపెట్టేసింది. ఇది రాజకీయ సమస్య కానే కాదు. కానీ వైసీపీ సున్నితమైన ఈ అంశాన్ని కూడా ప్రభుత్వంపై బురదజల్లేందుకు వాడుకుంటోంది. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లపై దుష్ప్రచారం చేస్తోంది.

## గుడ్లవల్లేరు ఘటనపై దర్యాప్తు ఆగదు

**సమగ్ర విచారణ కొనసాగుతుంది: సీఎం చంద్రబాబు**

- తప్పు చేసినవారిని వదలేదిలేదని హెచ్చరిక
- విచారణను ఎప్పటికప్పుడు సమీక్షించిన ముఖ్యమంత్రి



అమరావతి (చైతన్యరథం): గుడ్లవల్లేరు ఇంజనీ రింగ్ కళాశాలలో రహస్య కెమెరాలు పెట్టారంటూ జరిగిన ప్రచారం పట్ల అంతా భయాందోళనలకు గురయ్యారని సీఎం చంద్రబాబు అన్నారు. సకాలంలో స్పందించి అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. అందరి సమక్షంలోనే హాస్టల్ మొత్తం తనిఖీ చేపట్టగా కెమెరాలకు సంబంధించి ఎలాంటి పరికరాలు లభించలేదన్నారు. అయినా దర్యాప్తు ఆపబోమని.. సమగ్ర విచారణ కొనసాగుతుందని సీఎం తెలిపారు. కొన్ని ప్రచారాల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా, ధైర్యంగా ఉండాలన్నారు. తప్పు చేసిన ఎవరినీ తమ ప్రభుత్వం ఉపేక్షించబోదన్నారు.

ఈ విషయంలో విద్యార్థులు ఆందోళనకు దిగటంతో ఈ అంశంపై జరుగుతున్న విచారణను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షించారు. ఘటన విషయం తెలిసిన వెంటనే జిల్లా అధికారులు, మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఎమ్మెల్యేలను కళాశాలకు వెళ్లాలని ఆదేశించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. కలెక్టర్, ఎస్పీలతో ఫోన్లో మాట్లాడి విచారణ సాగుతున్న విధానంపై ఆరా తీశారు.

విద్యార్థినుల ఆందోళన, ఆవేదనను పరిగణనలోకి తీసుకుని పటిష్ట దర్యాప్తు జరపాలని ఆదేశించారు. రహస్య కెమెరాల ద్వారా వీడియోల చిత్రీకరణ జరిగిందన్న విషయంలో.. నేరం రుజువైతే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఇంట్లో ఆడబిడ్డలకు కష్టం వస్తే ఎలా స్పందిస్తామో... అంతే సీరియస్ గా స్పందించి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఆందోళనలో ఉన్న వారికి భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఫిర్యాదును యాజమాన్యం నిర్లక్ష్యం చేసిందనే ఆరోపణపైనా విచారణ జరపాలన్నారు. కాలేజీ యాజమాన్యం, అధికారుల అలసత్వం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినుల వద్ద ఆధారాలు ఉంటే...నేరుగా తనకే పంపాలని ఆయన కోరారు. విద్యార్థులు ఎవరూ అధైర్య పడొద్దని, తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఘటనపై విచారణకు సంబంధించి ప్రతి 3 గంటలకు ఒకసారి తనకు రిపోర్ట్ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.



## బాధ్యులపై కఠిన చర్యలు: మంత్రి లోకేష్

అమరావతి(చైతన్యరథం): గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో అర్ధరాత్రి విద్యార్థినుల ఆందోళనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నానని మంత్రి నారా లోకేష్ తెలిపారు. విద్యార్థినుల హాస్టల్లో రహస్య కెమెరాల ఆరోపణలపై విచారణకు ఆదేశించామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు కళాశాలల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కళాశాలల్లో ర్యాగింగ్, వేధింపులు లేకుండా యాజమాన్యాలు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

***తప్పు చేస్తే సహించేది లేదు: మంత్రి కొల్లు***




గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్లో రహస్య కెమెరాలున్నాయంటూ విద్యార్థినులు చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్లో రహస్య కెమెరాలు ఏర్పాటు చేశారని విద్యార్థినులు ఆందోళన చెందుతున్నారనే వార్త రాగానే ప్రభుత్వం అప్రమత్తమైందన్నారు. గురువారం రాత్రే జిల్లా యంత్రాంగాన్ని ఇంజనీరింగ్ కాలేజీకి పంపించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఘటనను చాలా సీరియస్‌గా తీసుకున్నారన్నారు. ఘటనా స్థలికి వెళ్లి సమస్యను పరిశీలించాలని ఆదేశించారని తెలిపారు. పూర్తి స్థాయి విచారణకు ఐదుగురు మహిళా అధికారుల బృందాన్ని ప్రభుత్వం నియమించిందన్నారు. కెమెరాల్లో చిత్రీకరించిన వీడియోలు ఏవైనా సెల్‌ఫోన్లలో ట్రాన్స్‌ఫర్ అయ్యాయా అనే కోణంలోనూ విచారణ జరుపుతున్నామన్నారు. ప్రస్తుతానికి ఎలాంటి నిర్ధారణకు రాలేదని, అనుమానాలున్న మాట వాస్తవమేనని మంత్రి తెలిపారు. ఆడ పిల్లల విషయంలో తప్పు చేయాలంటే భయపడేలా బాధ్యులపై చర్యలుంటాయని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

***ఆడపిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించం: ఎంపీ బాలశౌరి***



ఆడపిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినులు చేస్తున్న నిరసన కార్యక్రమంపై ఎంపీ బాలశౌరి స్పందించారు. ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడే ఎవరినైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ బాలశౌరి తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా, చట్టపరంగా తగిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ సంఘటనలో వాస్తవాలు వెలికితీసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నారని ఎంపీ అన్నారు. కళాశాల విద్యార్థినుల పూర్తి సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని ఎంపీ భరోసా కల్పించారు.

# గత ప్రభుత్వంలో అంపశయ్యపై వైద్యరంగం

టీడీపీ హయాంలో 2014-2019 మధ్య వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిం ది. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్య సురక్ష, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, ఐసవతారకం మదర్ కిట్స్, సీఎంఆర్ఎఫ్, కిడ్నీ పేషెంట్లకు నెలకు రూ.2,500 పెన్షన్, రాష్ట్రవ్యాప్తంగా 33 దయాలసిస్ కేంద్రాలు, రాజ ధాని అమరావతిలో 30 ఎకరాల్లో హెల్త్ స్ట్రీట్ ఏర్పాటు, రూ.3127.3 కోట్లతో ఉప ఆరోగ్య కేంద్రాల, ఎన్టీఆర్ ఉచిత చెకప్ స్కీమ్ వంటి 33 కొత్త పథకాలను విజయవంతంగా అమ లు చేసి నీతి ఆయోగ్ ర్యాంకింగ్స్‌లో వైద్యప్రమాణాల్లో ఏపీ దేశంలోనే 4వ స్థానంలో నిలి చింది. అదే సందర్భంలో వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి పాలనలో 10వ స్థానాని కి పడిపోవటం రాష్ట్రంలో వైసీపీ హయాంలో తలెత్తిన ఆరోగ్య విపత్తుకు నిదర్శనం.



## ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజారోగ్యానికి ఉరి

ప్రజల జీవన విధానాన్ని అనునిత్యం ప్రభావితం చేసే వైద్యరంగం గడిచిన ఐదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక సంక్షోభంతో పాటు ఆరోగ్య సంక్షోభం కూడా తలెత్తింది. జగన్‌రెడ్డి తన అసమర్థత పాలనతో వైద్య, ఆరో గ్య శాఖను భ్రష్టు పట్టించారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చినా ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రం రూపాయి విదల్చలేదు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరిపడా వైద్యులు, వైద్య సిబ్బంది లేక మందులు, పరికరాల కొరత కారణంగా రోగులు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు రోగులకు పారాసిట్మాల్ వంటి చిన్న చిన్న మందులు అందుబాటులో దుస్థితి. అత్యవసరమైన కుక్కకాటు, పాముకాట్లకు విరుగుడు ఇంజక్షన్లు లేక ప్రాణాలు కోల్పోయిన ఘటనలూ ఉన్నాయి. కొన్ని ఆస్పత్రుల్లో బీపీ, షుగర్ మాత్రల నుంచి సర్జరీల కు వాడే గ్లౌజులు, దారాల వరకూ రోగుల కుటుంబసభ్యులు బయటే కొనుక్కుని తెచ్చుకో వాల్సిన పరిస్థితిలోకి నెట్టారు. కరెంటు కోతలతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. టార్చ్‌లైట్ల వెలుతురులోనే ఆపరేషన్లు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. గిరిజన ప్రాంతాల్లో అంబులెన్స్ సౌకర్యం లేక డోలీలతోనే కి.మీ దూరం వెళ్లాల్సిన దుస్థితి. చివరకు శవాలను మోటారుసైకిళ్లపై తీసుకెళ్లాల్సిన పరిస్థితికి తెచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధిని సైతం మరుగున పడేశారు.

## ఆరోగ్యశ్రీపై సన్నాయి నొక్కులు

ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా రోగుల ప్రాణాలు తీసిన జగన్‌రెడ్డి ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కడం చూస్తుంటే ఎలా అబద్ధాలు వల్లె వేస్తున్నాడో రాష్ట్ర ప్రజలకు అవగతం అవుతుంది. బకాయిలు చెల్లించకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేసి ఆందోళనలు చేసిన విషయం గుర్తులేదా? బిల్లులు చెల్లించాలని 13 సార్లు నోటీసులుచ్చినా స్పందించలేదని స్వయానా ప్రైవేటు ఆసుపత్రులు చెప్పిన విషయం నిజం కాదా? వాస్తవాలు దాచేస్తే దాగేవి కాదు.

గత ఐదేళ్ల పాలనలో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యమందక వందల సంఖ్యలో రోగుల ప్రాణాలు గాలిలో కలిశాయి. రోగాలకు చికిత్స అందిస్తున్నామని గొప్పలు చెప్పుకున్న జగన్‌రెడ్డి చిన్న చిన్న రోగాలకు డబ్బులు దోచే పరిస్థితికి ఆసుపత్రులను తెచ్చారు.

ఆరోగ్యశ్రీకి రూ.2,100 కోట్లు బకాయిలు పెట్టి ఆసుపత్రుల యాజమాన్యాలను రోడ్డెక్కే దుస్థితికి తెచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామని ప్రకటించింది.

తొలివిడత రూ.162 కోట్లు, రెండో విడత రూ.200 కోట్లు ఇప్పటికే చెల్లించింది. మరో రూ.300 కోట్లు చెల్లించేందుకు సిద్ధమవుతోంది. ఎక్కడా వైద్యసేవలు ఆపిన దాఖలాలు లేవు. ఆసుపత్రుల యాజమాన్యాలు ఈ విషయంలో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచాయి.

## మెడికల్ కాలేజీల ప్రవేశాలకు అనుమతులపై విషప్రచారం

ప్రజలు ఛీకొట్టినా విషప్రచారాలు, దిగజారుడు రాజకీయాలు మానుకోవడం లేదు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలపై అబద్దాల సాక్షిలో నిత్యం దుష్ప్రచారం చేయడం, ప్రతిపక్షం లోకి వచ్చాక ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందించడం మాని ప్రజా ప్రభుత్వంపై విషం కక్కడాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో నూతన మెడికల్ కాలేజీలను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్వహించేందుకు గుజరాత్ మోడల్‌ను అధ్యయనం చేయాలని క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. అదేదో నేరం అన్నట్టు జగన్మోహన్‌రెడ్డి హడావుడి చేస్తున్నాడు. ఆయా రాష్ట్రాలు ఏఏ విధానాలు అవలంభిస్తున్నా యో అధ్యయనం చేయడం, ఉపయోగకరంగా ఉన్న వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు పరిశీలించడం తప్పెలా అవుతుందో ఆయనకే తెలియాలి. గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కొత్త మెడికల్ కాలేజీలకు శాపంగా మారింది. 2023-24లో అనుమతి పొందిన విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, పిడుగురాళ్ళ, మచిలీపట్నం మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లకు అయిష్టంగానే అనుమతులిచ్చింది. ప్రారంభమైన ఐదు కాలేజీల్లో కూడా హాస్టళ్లు, బోధనాస్పత్రులు ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయి. తాత్కాలిక భవనాలు, అరకొర వసతు లతో ఉన్న కాలేజీల్లో కనీస వసతులు లేక విద్యార్థుల ఇక్కట్లు పడుతున్నారు. గతేడాది ప్రారంభించిన కాలేజీల పరిస్థితి ఇలా ఉండగా, ఈ ఏడాది జనవరిలో నిర్మాణ దశలోనే ఉన్న 5 కాలేజీలకు (పాడేరు, మార్కాపురం, ఆదోని, మదనపల్లె, పులివెందుల) అడ్మిషన్ లకు అనుమతులకు జాతీయ వైద్య మండలికి దరఖాస్తు చేశారు. ఆయా కాలేజీల భవన నిర్మాణాలు పూర్తికాకపోవడం, బోధన సిబ్బంది కొరత, బ్లడ్ బ్యాంకులు కూడా లేని ఫలి తంగా కారణంగా 2024-25వ సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లకు జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) నిరాకరించింది. గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలకు ఒడిగట్టడం సిగ్గుచేటు.

## వైద్యవిద్యకు పట్టం కట్టిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబుదే

స్వర్గీయ ఎన్టీఆర్ రాష్ట్రంలోని వైద్యకళాశాలలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాల న్న సంకల్పంతో 1986లో విజయవాడలో హెల్త్ యూనివర్సిటీ స్థాపించి సరికొత్త అధ్యా యానికి శ్రీకారం చుట్టారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా తన పదవీ కాలంలో చంద్రబాబు రాష్ట్రానికి తెచ్చిన మెడికల్ కళాశాలలు 22 కాగా, జగన్ రెడ్డి నాలుగేళ్లలో తెచ్చింది కేవలం ఐదు మాత్రమే. ఆ ఐదింటిలో కూడా విజయనగరం, ఏలూరు మెడికల్ కాలేజీలకు అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలోనే చంద్రబాబు శంకుస్థాపన చేశారు. తిరుపతిలో బర్డ్ ఆసుపత్రి, టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌ను తెచ్చారు.

## ఎయిమ్స్ నిర్మాణానికి అడ్డంకులు

2015లో కేంద్రం నుంచి ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చి మంగళగిరిలో 197 ఎకరాల భూమిని కేటాయించారు. చంద్రబాబు ముందు చూపుతో తెచ్చిన ఎయిమ్స్ ఇప్పుడు పేదల పాలిట సంజీవనిగా మారింది. కృష్ణా, గుంటూరు జిల్లాలకే కాకుండా రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల వాసులకు కూడా తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. మరి జగన్‌రెడ్డి చేసిందేమిటి? అదే ఎయిమ్స్‌కు గుక్కెడు నీరి వ్వకపోగా ఆసుపత్రి రహదారి నిర్మాణానికి కూడా అడ్డంకులు సృష్టించారు.

- బి.సౌజన్య
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

---

# సజ్జల కనుసన్నల్లోనే జెత్వానీ వ్యవహారం

- సూత్రధారులు, పాత్రధారులను అరెస్టు చేయాలి
- ఆమె జీవితం నాశనం చేసిన వారిని శిక్షించాలి
- టీడీపీ నేత బుద్దా వెంకన్న డిమాండ్



విజయవాడ(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ అరాచకాలకు బాలీవుడ్ నటి జెత్వానీ ఉదంతం ఒక నిదర్శనమని టీడీపీ నేత బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. విజయసాయిరెడ్డి, శాంతి వ్యవహారం చూశాం. గంట, అరగంట మంత్రులను చూశాం. ఇప్పుడు సకలశాఖ మంత్రి చేసిన దారుణం చూస్తున్నాం. జగన్, చంద్రబాబు పాలనకు ఎంత తేడా ఉందో ప్రజలు తెలుసుకోవాలని కోరారు. జగన్, వారి మంత్రులు చేసిన అరాచకాలు, దారుణాలకు లెక్క లేదు. ఆడుదాం ఆంధ్రా అని కోట్లు దోచుకున్నారు. ఇప్పుడు ఆడుదాం ఆడవాళ్లతో అని అమాయక మహిళల జీవితాలు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు జెత్వానీ కేసులో పోలీసు అధికారుల పాత్ర ఆందోళన కలిగిస్తుందన్నారు. కుక్కల విద్యాసాగర్ కేసు పెడితే ఐపీఎస్‌లు పరుగులు పెట్టారంటే ఆశ్చర్యంగా ఉంది. చీటింగ్ కేసులో పోలీసులు అంత త్వరగా స్పందించడం అభినందనీయమే. మరి ఇతర కేసుల్లో ఇలా ఎందుకు దర్యాప్తు చేయలేదని ప్రశ్నించారు. సజ్జల కనుసన్నల్లో ఈ వ్యవహారం మొత్తం నడిపారు..ఆనాటి డీజీపీ కూడా ఈ ఘటనలకు బాధ్యత వహించాలని కోరారు. ఈ కేసులో విద్యాసాగర్, సజ్జల, రాజేంద్రనాథ్‌రెడ్డి, కాంతి రానా టాటాలను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత్రధా రులు, సూత్రధారులపై దర్యాప్తు చేయాలని కోరారు. జగన్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది..చివరకు ఖాకీలు కూడా కర్కశంగా వ్యవహ రించడం సిగ్గుచేటన్నారు. అమ్మాయి జీవితం నాశనం చేసిన వారందరినీ కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు.

---

ముగ్గురు ఐపీఎస్‌లపై

# జెత్వానీ ఫిర్యాదు

- వాంగ్మూలం నమోదు

విజయవాడ: ముంబయి నటి కాదంబరి జెత్వానీని వేధించిన ముగ్గురు ఐపీఎస్ అధికారులు, మరో ఇద్దరు పోలీసు అధికారులపై విజయవాడ నగర పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తరపు న్యాయవాది నర్రా శ్రీనివాస్ వెల్లడించారు. విజయవాడ సీపీ రాజశేఖరబాబును కలిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. నటి వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేసినట్లు వెల్లడించారు.

ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్నీపై ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. జెత్వానీపై ఎక్కడా కేసులు లేవని తెలిపారు. 41ఏ నోటీసులు ఇచ్చే కేసులో పోలీసులు కుట్రపూరితంగా వ్యవహరించి ముంబై వెళ్లి జెత్వానీని, ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి తీసుకొచ్చారన్నారు. ఆమెను, వృద్ధులైన ఆమె తల్లిదండ్రులను జైలులో పెట్టి బెయిల్ రాకుండా చేశారని, దీని వెనుకు ఎవరెవరు ఉన్నారో విచారణలో తేలుతుందని చెప్పారు.

# బాలయ్య అన్ స్టాపబుల్‌గా ముందుకు సాగాలి

**50 ఏళ్ల సినీ ప్రస్థానంపై సీఎం చంద్రబాబు అభినందనలు**






అమరావతి(చైతన్యరథం): ఆంధ్రుల అభిమాన కథానాయకుడు నందమూరి బాలకృష్ణ తన యాభై ఏళ్ళ నట ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. 50 ఏళ్ల క్రితం ఆగస్ట్ 30వ తేదీన విడుదలైన 'తాతమ్మ కల' చిత్రంతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన బాలయ్య...ఇప్పటికీ అగ్రహీరోగా రాణిస్తూ, నేటి తరాన్ని కూడా అలరించే చిత్రాలతో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొడుతున్నారు. తండ్రి ఎన్టీఆర్ పోషించిన పౌరాణిక పాత్రలతో పాటు అన్ని జానర్లలో నటించి తానేంటో చాటిచెప్పారు. కథా నాయకుడిగానే కాకుండా ప్రజా నాయకుడిగా కూడా రాణిస్తున్న బాలకృష్ణ మరిన్ని రికార్డులను సృష్టించి, మరెన్నో మైలురాళ్లను అధిగమించి అన్ స్టాపబుల్ గా ముందుకు సాగాలని కోరుకుంటున్నట్టు సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# బాల మామయ్యా.. సరిలేరు నీకెవ్వరయ్యా!

**- మంత్రి లోకేష్ శుభాకాంక్షలు**



అమరావతి(చైతన్యరథం): అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ సినీ ప్రస్థానం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఏభై ఏళ్లుగా వెండితెరపై తిరుగులేని కథానాయకుడిగా వెలుగుతూ ఉన్న మా బాల మామయ్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు. 'తాతమ్మకల'తో 1974వ సంవత్సరంలో తెరంగేట్రం చేసిన మామయ్య వేయని పాత్ర లేదు.. చేయని ప్రయోగం లేదు. ఐదు దశాబ్దాలలో హీరోగా 109 సినిమాలలో నటించి అవార్డులు-రివార్డులు అందుకుని రికార్డు సృష్టించారు. ప్రయోజనాత్మక, ప్రయోగాత్మక సినిమాలతో గాడ్ ఆఫ్ మాసెస్ గా బాల మామయ్య పేరుగాంచారు. సాంఘిక, పౌరాణిక, వినోద ప్రధానమైన చిత్రాలలో హీరోగా నటించి అశేష అభిమానుల్ని సంపాదించుకున్నారు. అగ్రహీరోగా వెలుగొందుతూనే.. రాజకీయాల్లో రాణిస్తూ..సేవా కార్యక్రమాలతో ప్రజల మనస్సులు గెలుచుకున్న అన్ స్టాపబుల్ హీరో మా బాల మామయ్య..అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# గెలుపులో అందరి భాగస్వామ్యం ఉంది

**- ఓర్పు, సహనంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలి**
**- విశాఖ కార్పొరేటర్ల సమావేశంలో మంత్రి నారా లోకేష్**

విశాఖపట్నం(చైతన్యరథం): ప్రజా ప్రభుత్వం విజయం సాధించడంలో అందరి భాగస్వామ్యం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ పట్టణానికి చెందిన కార్పొరేటర్లతో జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి లోకేష్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ విజయానికి అందరంకలిసి పోరాదాం.. కార్పొరేటర్లు ఓర్పు, సహనంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సహజంగా కార్యకర్తలను విస్మరిస్తారు.. అలా జరగకుండా చూడాలన్నారు. కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్లు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. మంత్రి నారాయణతో సమావేశమై సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని లోకేష్ సూచించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో రోజుకో మంత్రి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు పనిచేయాలన్నారు. విశాఖ, అమరావతి, రాయలసీమలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తాయన్న మంత్రి.. ఇసుక విషయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్పొరేటర్లతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ పార్టీ అనుబంధ విభాగాల సభ్యులతో సమావేశమయ్యారు.

# దేశీయ మొక్కల పచ్చదనంతో రాష్ట్రం కళకళలాడాలి

- వన మహోత్సవం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
- కోనో కార్పస్ సహా అన్య జాతుల మొక్కలు మనకొద్దు
- దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు



అమరావతి(చైతన్యరథం): వన మహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని, శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొదలయ్యే ఈ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. పచ్చదనంతో రాష్ట్రమంతా కళకళలాడాలని, అదేలక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న వేళ పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు వీడియో ద్వారా సందేశం అందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 29 శాతం మాత్రమే పచ్చదనం ఉంది. విరివిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం ద్వారా, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం 50 శాతానికి పెరగాలి. మొక్కల పెంపకం అనేది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం అయ్యేది కాదు. ప్రతి ఒక్కరూ తమకు అనువైన ప్రదేశాల్లో మొక్కలను నాటి,వాటి పెరుగుదలకు తగిన బాధ్యత తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు.

## మొక్కల జాతుల ఎంపిక కీలకం

వనమహోత్సవం కార్యక్రమంలో నాటబోయే మొక్కల జాతుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. దేశీయ జాతులను ఎంపిక చేసుకోవాలి. స్థానిక వృక్ష జాతులకు చెందిన మొక్కలు నాటడం ద్వారా జీవ వైవిధ్యాన్ని, నేల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడవచ్చు. పర్యావరణ సమతుల్యత, మానవ ఆరోగ్యాన్ని కాపాడినవాళ్లమవుతాం. మన దేశ భౌగోళిక పరిస్థితులకు విరుద్ధంగా ఉండే, అన్య జాతుల మొక్కలు నాటడంవల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. వేగంగా పెరుగుతాయని, ఎవెన్యూ ప్లాంటేషన్ అని, నిర్వహణ ఖర్చులు తక్కువ అనే కోణంలో గత దశాబ్ద కాలంగా కోనో కార్పస్, ఏడు ఆకుల పాల, మడగాస్కర్ ఆల్మన్, ఆస్ట్రేలియా తుమ్మ వంటి అన్యజాతుల మొక్కలను నాటారు. వీటివల్ల పర్యావరణానికి మేలు కంటే కూడా కీడు అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అన్య జాతుల మొక్కలు-భూగర్భ జలసంపద మీద ప్రభావం చూపడంతో పాటు మనిషికి ఆరోగ్యపరంగానూ ఇబ్బందులు తెస్తాయని పవన్ హితవు పలికారు.

## అరబ్ దేశాలే కోనో కార్పస్ వద్దనుకున్నాయి

అరబ్ దేశాల్లో పచ్చదనం కోసం కోనో కార్పస్ జాతి మొక్కలను విరివిగా పెంచారు. అయితే తర్వాత వాటి దుష్ప్రభావం అర్థం చేసుకొని అరబ్ దేశాలే ఈ మొక్కను వద్దనుకొని నిషేధించాయి. దేశంలోనూ తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, అసోం ప్రభుత్వాలు సైతం కోనోకార్పస్‌ను నిషేధించాయి. కోనోకార్పస్ వల్ల జరిగే అనర్థాలు అధికంగా ఉన్నాయి. భూగర్భ జలసంపదను ఎక్కువగా వినియోగించుకోవడంతోపాటు చుట్టుపక్కల ఉన్నవారికి శ్వాస సంబంధ సమస్యలు వస్తాయి. కోనో కార్పస్ మొక్కను పశువులు తినవు. పక్షులు గూడుపెట్టుకోవు. చెట్లను ఆశ్రయించే క్రిమి కీటకాలు రావు. పక్షులే దూరంగా ఉండే ఈ మొక్కలను మనం పెంచుకోవడం సరి కాదు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఈ మొక్కను నాటడం మానేయాలని పవన్ సూచించారు.

## అందరికీ మేలు చేసే మొక్కలే మన నేస్తాలు

కార్తీకమాసం వనసమారాధన వరకు జరిగే ఈ వనమహోత్సవం వేళ దేశీయ జాతుల మొక్కలను,అందరికీ మేలు చేసే మొక్కలను విరివిగా పెంచుదాం. కానుగ, వేప, రావి, చింత, ఉసిరి, శ్రీగంధం,మర్రి, అశోక, రేలా, దిరిసెం మారేడు,నేరేడు, దేవకాంచన,తెల్లమద్ది, మామిడి, కదంబం, జమ్మి, సీత అశోక, వెలగ, సీతాఫల వంటి ఎన్నో మనకు ఉపయోగపడే మన జాతులు మొక్కలను పెంచుదాం.పది మందికి నీడనిస్తూ, వాటి ఉత్ప త్తులను పంచే మొక్కలను నాటుకుందాం. 29శాతం ఉన్న పచ్చదనాన్ని 50శాతం చేర్చేలా చంద్రబాబు నాయుడు నాయ కత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. అందరం సమష్టిగా వన మహోత్సవంలో పాల్గొని రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపుదాము. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కోరారు.

# మొక్కల పెంపకాన్ని బాధ్యతగా భావించాలి

- పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉంది
- ఊళ్లు కాంక్రీట్ జంగిల్‌గా మారిపోవడం చూస్తుంటే బాధేస్తోంది
- ప్రతి ఒక్కరూ కొన్ని మొక్కల్ని దత్తత తీసుకుని ఆదరించాలి
- వన మహోత్సవ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం (చైతన్యరథం): రేపటి తరాలకు మనం అందించే ఏకైక ఆస్తి పర్యావరణం మాత్రమేనని, దాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కొన్ని మొక్కల్ని దత్తత తీసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని హైనీ స్కూల్లో నిర్వహించిన వన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తన చేతుల మీదుగా మొక్కలు నాటారు. విద్యార్థులకు మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. పిల్లలకు మొక్కలు పంపిణీ చేసి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఒకప్పుడు మొక్కల నాటడం దిన చర్యలా సాగితే.. ఇప్పుడు అందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. చెట్లు నరికేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతిన ప్రకృతి వైపరీత్యాలు దాపురిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 29 శాతం వరకు పచ్చదనం ఉందని దాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. జిల్లాల్లోని ప్రభుత్వ స్థలాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. మన ప్రాంతంలో మడ అడవుల్ని మరింతగా పెంచుకోవాలని, లేకపోతే ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడుకోలేమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## ఆడపిల్లల భద్రతకు కట్టుబడి ఉన్నాం... గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఘటన బాధాకరం

గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్లో కెమెరాలున్నాయనే ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్లో కెమెరాలు ఏర్పాటు చేశారని విద్యార్థినులు ఆందోళన చెందుతున్నారనే వార్త రాగానే ప్రభుత్వం అప్రమత్తమైంది. నిన్న రాత్రే జిల్లా యంత్రాంగాన్ని ఇంజనీరింగ్ కాలేజీకి పంపించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఘటనను చాలా సీరియస్‌గా తీసుకున్నారన్నారు. ఘటనా స్థలికి వెళ్లి సమస్యను పరిశీలించాలని ఆదేశించారని తెలిపారు. కెమెరాలు ఉన్నాయనే విషయం రెండు రోజుల క్రితమే తెలిసిందని, వార్డెన్, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడం కారణంగానే ఆందోళనకు దిగామని విద్యార్థులు తెలిపారు. ఇలాంటి ఘటనలు అత్యంత బాధాకరం. పూర్తి స్థాయి విచారణకు ప్రభుత్వం ఐదుగురు మహిళా అధికారుల బృందాన్ని నియమించిందన్నారు. ఏవైనా రికార్డింగ్స్ సెల్ ఫోన్లలో ట్రాన్స్ ఫర్ అయ్యాయా అనే కోణంలోనూ విచారణ జరుపుతున్నామన్నారు. ప్రస్తుతానికి ఎలాంటి నిర్ధారణకు రాలేదని, అనుమానాలున్న మాట వాస్తవమేనని మంత్రి తెలిపారు. ఆడ పిల్లల విషయంలో తప్పు చేయాలంటే భయపడేలా బాధ్యులపై చర్యలుంటాయని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# మియావకీ విధానంలో వనాల అభివృద్ధి



- తక్కువ విస్తీర్ణంలో తక్కువ ఖర్చుతో పచ్చదనం పెంపు
- మొక్కలను పెంచడం, సంరక్షించడం అలవాటుగా తీసుకోవాలి
- రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే బాధ్యత తీసుకుందాం
- వనమహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి(చైతన్యరథం): పర్యావరణాన్ని ప్రేమించే తనకు దానిని పరిరక్షించే బాధ్యత కూడా దక్కటం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. 'అరణ్య కాండమ్ చదివితే మొక్కలు, చెట్ల విశిష్టత తెలుస్తుంది. చెట్ల నుంచి మనం ప్రతి రోజూ ఎంత ప్రయోజనం పొందుతున్నామో అర్థం అవుతుంది. వృక్షాలకు మనం ఎంత రుణపడ్డామో తెలుస్తుంది. చెట్టును పదిమంది సంతానంతో సమానంగా చూస్తారు. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి చెట్టును ఇంటి పెద్ద కొడుకుగా భావిస్తారు. ఓ చెట్టు చేసే మేలు అంతాఇంతా కాదు. పచ్చదనంతో రాష్ట్రం సుందరంగా, శుభకరంగా ఉంటే అది ప్రజలందరికీ మంచిది' అని పవన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి ఎకో పార్కులో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో కలిసి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. దేశీయ జాతులైన వేప, గానుగ, రావి చెట్లను కలయికగా చేసి నాటారు. మొక్కలను పెంచి, వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకుంటామని ప్రతినబూనారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... పర్యావరణాన్ని ప్రేమించి, దాన్ని పరిరక్షించడం తన మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. ఓ మొక్కను నాటి, దాని పరిరక్షణ బాధ్యతలు తీసుకోవడం అదృష్టంగా భావిస్తాను. ప్రతి ఏటా నేను సొంతంగా మొక్కలు నాటి, వాటి పరిరక్షణ చూసేవాడిని. ఇప్పుడు ప్రభుత్వం తరఫున రాష్ట్రం మొత్తం మీద కోటి మొక్కలు నాటే మహా క్రతువును ప్రారంభించడం సంతోషంగా ఉంది. వన మహోత్సవ సమయంలో వరుణుడు కూడా కరుణ చూపడం మరింత ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు.

తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు నాటేలా చూడాలి. తక్కువ స్థలంలో, అడవులు పెంచే పద్ధతిని అవలంబించాలి. జపాన్ కు చెందిన మియావకీ విధానంలో తక్కువ విస్తీర్ణంలో, తక్కువ ఖర్చుతో అడవుల్ని పెంచవచ్చు. ఈ పద్ధతి వల్ల అడవులు వేగంగా పెరుగుతాయి. పచ్చదనం విస్తరిస్తుంది. రాబోయే ఐదేళ్లలో అడవులను తలపించే వనాలు సిద్ధం అవుతాయి. వీటిపై ప్రతి ఒక్కరం దృష్టిపెడదాం. దీనిపై ఓ విధానాన్ని, సూచనలను ప్రభుత్వం తరఫున ఎప్పటికప్పుడు ప్రజలకు చెబుతామని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

### చెట్లను పెంచడం బాధ్యతగా తీసుకుందాం

ఒక చెట్టును కూల్చడం తేలిక. కాని అది పెరడగానికి ఏళ్లు పడుతుంది. మూడు కాళ్ల ముదుసలి అని చిన్నప్పుడు పాఠం ఉండేది. ఓ ముదుసలి వ్యక్తి తినేసిన మామిడి టెంకను ఓ దారిలో నాటుతుంటే అటువైపుగా వెళ్తున్న మహారాజు ఆ ముదుసలిని చూసి నవ్వుతాడు. ఈ వయసులో కూడా మామిడి ఫలాలు అనుభవించడానికి చెట్లను నాటుతున్నాడని అవహేళన చేస్తాడు. కాని ముదుసలి తాత నవ్వుతూ నేను మొక్కను నాటుతోంది ఫలాల కోసం కాదు... భావితరాల కోసం అని చెబుతాడు. ఆ మాట సత్యం. ప్రతి ఒక్కరూ భావితరాల కోసం మొక్కలు నాటాలి. ముఖ్యమంత్రి ద్వారా వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయించాలని భావించాము. అయితే ముఖ్యమంత్రి మాత్రం పాఠశాల విద్యార్థుల ద్వారా చేయిద్దామన్నారు భావి తరాలకు పచ్చదనం ప్రాముఖ్యం తెలుస్తుందనే ఆలోచనతో అలా చేశారు. దీని వెనుక భావి తరాలు ఉన్నతంగా ఉండాలనే ఆలోచన ఉంది. మనం ఎంత జాగ్రత్తగా గత తరాల నుంచి ప్రకృతిని పొందామో.. అంతే జాగ్రత్తగా భావి తరాలకు అందించాలి. గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చెట్లు నరికేసింది. చెట్టు నరకడం తేలికే. అయితే ఒక చెట్టు పెరగడం ఎంతో కష్టం. ఆ చెట్టు ఇచ్చే ఫలితాలు ఎంతో విలువైనవి. మన రాష్ట్రంలో 29 శాతం పచ్చదనం ఉంది. దీన్ని 50 శాతానికి పెంచాలి. దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. నవంబరు నెల కార్తీక వనసమారాధనల వరకు ఈ వన మహోత్సవం సాగుతుంది. అప్పటి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచి, అవి పెద్దవి అయ్యేలా సంరక్షణ కూడా తీసుకోవాలి. సమష్టిగా మొక్కలను పెంచడం మేలు. మొక్కలను నాటిన వెంటనే పెద్దవి కావు కానీ... వాటి ఫలాలు వచ్చే తరానికి అందుతాయి. కూటమి ప్రభుత్వంలో మొక్కల పెంపకం మీద ఎక్కువగా దృష్టి పెడతామని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.



# దేవాలయాల ఖ్యాతి పెంచండి

- వంశపారంపర్య ధర్మకర్తలతో మంత్రి రామనారాయణరెడ్డి



అమరావతి (చైతన్యరథం): దేవాలయాల ఖ్యాతిని ఇనుమడింప జేసేలా వంశపారంపర్య ధర్మకర్తల పనితీరు ఉండాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం నాడు అమరావతిలోని సచివాలయంలో మంత్రి రామనారాయణ రెడ్డిని పలు ఆలయాల వంశపారంపర్య ధర్మ కర్తలు కలిశారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాల వైభవ పరిరక్షణకు వంశపారంపర్య ధర్మకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి కోరారు. ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, అదనపు కమిషనర్ రామచంద్రమోహన్, పలువురు వంశపారంపర్య ధర్మకర్తలు పాల్గొన్నారు.

జిల్లాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణకు..

# ప్రత్యేక అధికారుల నియామకం

అమరావతి(చైతన్యరథం): జిల్లాల్లో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 26 జిల్లాలకు 26 మంది ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంబంధిత హెచ్ఓడీలు, ఆయా జిల్లాల యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ కార్యక్రమాల్ని, పథకాల అమలును పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశాల్లో పేర్కొంది.

### నియమితులైన అధికారులు వీరే...

ఎన్టీఆర్ జిల్లా - జయలక్ష్మి, ఏలూరు - శశిభూషణ్, అనంత - కాంతిలాల్ దండే, విశాఖ - సౌరభ్ గౌర్, పార్వతీపురం మన్యం - కోన శశిధర్, పశ్చిమగోదావరి - బాబు.ఏ, సత్యసాయి జిల్లా - యువరాజ్, చిత్తూరు - ఎం ఎం నాయక్, కర్నూలు - హర్షవర్ధన్, నంద్యాల - పోలా భాస్కర్, శ్రీకాకుళం - ప్రవీణ్ కుమార్, బాపట్ల - ఎంవీ శేషగిరి బాబు, అల్లూరి జిల్లా - కన్నబాబు, తిరుపతి - సత్యనారాయణ, విజయనగరం - వినయ్ చంద్, అన్నమయ్య - సూర్య కుమారి, పల్నాడు - రేఖారాణి, కాకినాడ - వీర పాండియన్, నెల్లూరు - హరికిరణ్, అనకాపల్లి - చెరుకూరి శ్రీధర్, ప్రకాశం - గంధం చంద్రుడు, కడప - కేవీఎన్ చక్రధర్ బాబు, తూర్పుగోదావరి - హరి నారాయణ, కోనసీమ - లత్కర్ శ్రీకేష్ బాలాజీరావు, కృష్ణా - విజయరామరాజు, గుంటూరు - మల్లికార్జున.

# వైసీపీని వీడనున్న మరో ఇద్దరు ఎమ్మెల్సీలు?





అమరావతి : వైసీపీకి షాక్ మీద షాక్ తగులుతోంది. గురువారం ఇద్దరు రాజ్యసభ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు రాజీనామాతో పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్లయింది. అంతకు ముందే ఎమ్మెల్సీ పోతుల సునీత రాజీనామా చేశారు. ఈ షాక్ నుంచి తేరుకోక మునుపే మరో ఇద్దరు ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి తమ పదవులకు రాజీనామా చేసినట్లు తెలిసింది. శాసన మండలి చైర్మన్‌కు రాజీనామా లేఖలు అందజేసి, వెంటనే ఆమోదం తెలపాలని కోరనున్నట్లుగా తెలిసింది. రాష్ట్ర మత్స్యకార సంక్షేమ సమితి మహిళా అధ్యక్షురాలిగా పని చేసిన పద్మశ్రీ తరువాత వైసీపీలో చేరారు. మార్చి 2023లో జరిగిన ఎన్నికలకు గవర్నర్ కోటా నుంచి వైసీపీ ఎమ్మెల్సీగా నామినేట్ అయ్యారు. తిరుపతి లోక్‌సభ నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున ఎంపీగా గెలిచిన బల్లి దుర్గాప్రసాద్ కుమారుడు బల్లి కళ్యాణ్ చక్రవర్తి. 2020 సెప్టెంబర్‌లో కరోనాతో చికిత్స పొందుతుండగా గుండెపోటు రావడంతో చెన్నైలోని ఓ ఆస్పత్రిలో దుర్గాప్రసాద్ మృతిచెందారు. తండ్రి మరణానంతరం రాజకీయాల్లోకి వచ్చిన కళ్యాణ్‌ను 2021లో ఎమ్మెల్యేల కోటాలో వైసీపీ అధిష్టానం ఎమ్మెల్సీని చేసింది. ఇప్పుడు ఇంకా చాలా కాలం గడువు ఉండగానే ఎమ్మెల్సీ పదవులకు, వైసీపీకి ఈ ఇద్దరూ రాజీనామా చేయటం ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగానే చెప్పుకోవచ్చు.

# సమస్యల పరిష్కారంతో ప్రభుత్వంపై నమ్మకం





- ప్రజా వినతుల కార్యక్రమానికి స్పందన
- ప్రజల రక్తం తాగిన దుర్మార్గులు వైసీపీ నేతలు
- దళితులు, పేదల భూములనూ కబ్జా చేశారు
- బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తాం
- మంత్రి టి.జి.భరత్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు

మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, తమ సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్న భావనతోనే ప్రజా వినతుల కార్యక్రమానికి ప్రజలు బారులు తీరుతున్నారని మంత్రి టి.జి.భరత్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు తెలిపారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ప్రజా వినతుల కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారితో పాటు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్జీ లపై అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను వివరించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, పరిష్కరించాల్సిన అర్జీలను ఆయా శాఖలకు పంపుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని మండిపడ్డారు. నాటి పాలకులు ప్రజలపై దెయ్యాల్లా పడి పీడించారని, ప్రజల రక్తం తాగి ప్రశ్నిస్తే వారి ప్రాణాలు తీసిన దుర్మార్గులు వైసీపీ నేతలని ధ్వజమెత్తారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏ చిన్న సమస్య ఉన్నా తమ సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్న నమ్మకంతో వస్తున్నారని, వారి సమస్యలు పరిష్కరించి చిరునవ్వులు చూడటమే తమ ధ్యేయమన్నారు. అనంతరం టీడీపీ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థికసాయం చెక్కులు అందజేశారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల భూములు కబ్జా

- 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 1986లో ప్రభుత్వం ఇచ్చిన భూములు దాదాపు 430 ఎకరాలను ఆ పార్టీ నేతలు కబ్జా చేశారని శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం సోమందేపల్లి మం డలం పోలేపల్లి గ్రామానికి చెందిన బాధితులు అంజినప్ప, మారెప్ప, సాదరి గోవిందప్ప, యలవ నారాయణప్ప ఆదేమ్మ, బుద్ధయ్యలు ఫిర్యాదు చేశారు. కబ్జాదారుల నుంచి తమ భూములను విడిపించాలని వేడుకున్నారు.
- హిందూపురం మండలం జంగాలపల్లికి చెందిన అలివేలమ్మ, చిన్నతిమ్మ రాయప్ప,అశ్వర్థప్పలు సమస్యను వివరిస్తూ వైసీపీ నేత నరసింహులు తమ భూములను కాజేయాలని తమకు మంజూరైన 1బీలను రద్దుచేయించి పొలంలోకి వెళితే కొట్టిస్తున్నాడని, ఆయనకు పోలీసులు సహకరిస్తున్నారని న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

## పరిహారం ఇచ్చేందుకు డబ్బు అడిగారు

- తమ ఇళ్లు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో పోయాయి. పరిహారం ఇవ్వడానికి వైసీపీ నేతలతో రేణిగుంట రెవెన్యూ అధికారి కోటేశ్వరరావు కుమ్మక్కై లంచం డిమాండ్ చేశారు. తాము ఇవ్వలేమని చెప్పడంతో రావాల్సిన పరిహారాన్ని తగ్గించేశారు. తమ పక్కన ఉన్న వైసీపీ నేతలకు చెందిన రేకుల షెడ్‌కు మాత్రం రూ.18 లక్షలు, కొంతమందికి రూ.40 లక్షల నుంచి రూ.60లక్షల వరకు ఇంటికి మంజూరు చేయించారు. తమకు న్యాయం చేయాలని తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీకి చెందిన బి.గీత, పి.జయమ్మ, చెంచు లక్ష్మి, జయలక్ష్మి వేడుకున్నారు.
- తమ గ్రామం గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవు. గ్రామానికి ఇంతవరకు రోడ్డులేదు. దయచేసి తమ గ్రామానికి రోడ్డు వేయాలని అనంతపురం జిల్లా పుట్లూరు మండలం నారాయణపల్లె గ్రామానికి చెందిన పొత్తూరి రవికుమార్ వినతిపత్రం ఇచ్చారు.

## టీడీపీలో చేరామని టాంజానియాలో అక్రమ కేసులు

- తాను, తన మద్దతుదారులు టీడీపీలో చేరడంతో టాంజానియాకు వెళ్లిన తన కొడుకుపై అక్కడకు పంపిన ఏజెంట్ వైసీపీ సానుకూలపరుడు కావడంతో అక్రమ కేసులు పెట్టించాడని., తన కుమారుడిని తిరిగి ఇండియాకు రప్పించాలని సత్యసాయి జిల్లా ఓబులదేవర చెరువుమండలం తంగేడుకుంట గ్రామానికి చెందిన సోమశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.
- తాను పేదరాలినని ప్రమాదంలో కాలు చేయి విరిగి ఎటువంటి పనులు చేసుకోలేని స్థితిలో ఉన్నానని, తనకు పింఛన్ మంజూరుచేయించాలని గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన జూటూరు మంగమ్మ అర్థించారు.
- కడప జిల్లా పోరుమామిళ్ల మండలం సిద్దనకి చామపల్లె ఎంపీపీ స్కూల్‌లో పనిచేస్తున్న హెడ్ మాస్టర్ వైసీపీ నేతలకు అనుకూలంగా పనిచేస్తూ బడిపిల్లలను ఇబ్బంది పెడుతుండగా ఎంఈవో దృష్టికి తీసుకెళ్లామని, అతనిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన నారాయణ, రోశయ్యలు ఫిర్యాదు చేశారు.







చైతన్యరథం

# 60 లక్షల మొక్కలు నాటినట్టు నిరూపిస్తే రాజీనామా

## అటవీశాఖ అధికారులకు స్పీకర్ అయ్యన్న సవాల్

- కార్యక్రమం కాగితాలకే పరిమితమైందని అసంతృప్తి
- రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఎవరి అనుమతితో నరికారు?
- టింబర్ డిపోల్లో స్మగ్లింగ్‌కు కొంతమంది సహకారం
- వారిపై చర్యలు తీసుకోవాలని డీఎఫ్‌వోకు వివరాలు
- రెడ్‌క్రాస్, గ్రీన్‌కాప్‌లను పునరుద్ధరించాలని సూచన



అనకాపల్లి(చైతన్యరథం): గత ఐదు నెలల్లో అటవీ అధికారులు 60 లక్షల మొక్కలు నాటినట్టు చెబుతు న్నారని, అవి పూర్తిస్థాయిలో ఉన్నాయని నిరూపిస్తే తన పదవికి రాజీనా మా చేస్తానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సవాల్ చేశారు. వన మహోత్సవంలో భాగంగా అన కాపల్లి ఎన్టీఆర్ మార్కెట్లో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అటవీశాఖ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 60లక్షల మొక్కలు నాటినట్టు చెబుతు న్నారని, క్షేత్రస్థాయిలో చూస్తే దీనికి భిన్నమైన పరిస్థితులున్నా యని తెలిపారు. మొక్కలు నాటడం కార్యక్రమం కేవలం కాగితాలకే పరిమితమవుతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు.

### టింబర్ డిపోల్లో స్మగ్లింగ్‌కు సహకరిస్తున్నారు

నర్సీపట్నం అటవీ అధికారుల సహకారంతో టింబర్ డిపోల్లో పెద్దఎత్తున స్మగ్లింగ్ జరు గుతోందని అయ్యన్న తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలతో పాటు అవినీతికి పాల్పడే అధికారుల జాబితాను డీఎఫ్‌వోకు అందజేశారు. దీనిపై వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సామాన్య రైతు తన పొలంలో వేప, టేకు చెట్టు పెంచు కుంటే నరికేందుకు అనుమతి కోసం అటవీ అధికారులు నానా ఇబ్బందులు పెడుతున్నారు. చెప్ప కుండా నరికి తే ఎక్కువ ఫైన్ వేసి ఇబ్బందులు పెడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు పక్కన ఇరువైపులా చెట్లను ఇష్టారాజ్యంగా నరికారు.. వాటికి ఎవరి అనుమతులు తీసుకున్నారని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పు చేసినప్పుడు చెట్లు నరికితే వాటిని తిరిగి పెం చేందుకు ప్రత్యేకంగా పనిలోనే నిధుల కేటాయింపు జరిగేలా అనకాపల్లి జిల్లా నుంచే శ్రీకారం చుట్టాలని కోరారు.

### రెడ్‌క్రాస్, గ్రీన్‌కాప్, ఎన్‌సీసీలను పునరుద్ధరించాలి

గతంలో తాను అటవీ మంత్రిగా ఉన్న సమయంలో రెడ్‌క్రాస్, గ్రీన్‌కాప్, ఎన్‌సీసీ వంటి విద్యార్థి విభాగాలతో ప్రత్యేకంగా ఒకేరోజు లక్షల మొక్కలు నాటేలా చర్యలు తీసుకునే వారమని గుర్తు చేశారు. ప్రస్తుతం వాటిని పటిష్టం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. జిల్లాలో నాలుగు లక్షల మంది డ్వాక్రా మహిళలను మొక్కల పెంపకంలో భాగస్వాములుగా చేయాలని సూచించారు. శాస్త్రవేత్తలు వద్దన్న కొన్ని జాతుల మొక్కలను నాటవద్దని తెలిపారు. అన్ని కళాశాలల్లో మొక్కలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. వన మహోత్సవంలో భాగంగా మెడిసిన్ ప్లాంట్‌తో పాటు వెదురు వనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ఇంటికొక మొక్క నాటి పరిరక్షించాలి

ఇంటికొక మొక్క పెంచేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని కోరారు. ఏడాదికి పది శాతం మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటే ఐదేళ్లలో ఆంధ్ర రాష్ట్రం పచ్చగా మారుతుం దని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి వారి ఇంటి పరిసరాల్లో ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ వారే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పట్టుదలతో ఉన్నారని, దానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుంద రపు విజయ్‌కుమార్, కలెక్టర్ విజయకృష్ణన్, డీఎఫ్‌వో జగన్నాథ్‌సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బైపాస్, రహదారుల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి

**సీఆర్‌డీఏ కమిషనర్ కాటమనేని, ఎన్ హెచ్ ఏఐపీడీ తో పెమ్మసాని**

గుంటూరు (చైతన్యరథం): 'కాజా–గొల్లపూడి, చిలకలూరి పేట బైపాస్ నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి. పెదకాకాని వద్ద గుంటూరు ప్రవేశ మార్గం టెండర్ల పని పూర్తి చేయాలి.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. సీఆర్ డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, నేషనల్ హైవే అథారిటీ అఫ్ ఇండియా(ఎన్.హెచ్. ఏ. ఐ) గుంటూరు పి.డి పార్వతీశంలను గుంటూరులోని స్థానిక ఎంపీ కార్యాలయంలో శనివారం విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా పెదకాకాని నుంచి గుంటూరులోకి ప్రవేశించే మార్గం ఏర్పాటు చేయడంపై నేషనల్ హైవే అధికారులతో పెమ్మసాని మాట్లాడారు. గుంటూరులోకి రాకపోకలు సాగించే విధంగా ఆ మార్గాన్ని సుగమం చేయాలని, త్వరలోనే టెండర్లు పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. గుంటూరు పరిసరాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గతంలో ప్రారంభమైన, ప్రారంభం కాకుండా ఆగిన పలు నిర్మాణాలన్ని త్వరలో పూర్తి కావాలని పెమ్మసాని సూచించారు. రాజధాని ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు జరుగుతూన్నాయని, వందలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగించే ఈ తరుణంలో ప్రస్తుతం కరకట్ట మార్గం ఒకటే అందుబాటులో ఉంది. ఈ క్రమంలో భవిష్యత్తు రద్దీ దృష్ట్యా రాజధాని ప్రాంతాల్లో రాకపోకలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణంపై పెమ్మసాని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రహదారుల నిర్మాణం పై కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటేనే పనులు వేగవంతం అవుతాయని ఈ సందర్భంగా సీఆర్ డీఏ కమిషనర్ తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలంటే తాను సహకరిస్తానని పెమ్మసాని ఈ సందర్భంగా తెలిపారు.

# పోరాట యోధుడు, నవాంధ్ర నిర్మాత చంద్రబాబు

- చేపట్టిన విధానాలే అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి
- తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు
- సేవలకు గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు
- పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ వెల్లడి
- ప్రతి అడుగు భావితరాల కోసమే: వసంత కృష్ణప్రసాద్
- అమరావతి అభివృద్ధి బాబుతోనే సాధ్యం: అశోక్‌బాబు



మంగళగిరి(చైతన్యరథం): చంద్రబాబు మొదటిసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబరు 1 నాటికి 30 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా సమాజానికి చంద్రబాబు చేసిన సేవలను ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర మంత్రి టి.జి.భరత్ తెలిపారు. శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, టీడీపీ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘం చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు ముందు చూపునకు ఎవరూ సాటి రాలేరు. 1999లో సీఎంగా ఎన్నికైన తరువాత ప్రతిఒక్కరూ ఆయనను సీఈవో అఫ్ ఆంధ్రప్రదేశ్ అంటూ కితాబిచ్చేవారు. చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలను దేశంలోని అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని కొనియాడారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు గెలిచి ఉంటే నవ్యాంధ్ర రాజధాని అమరావతి మరో విధంగా ఉండేది.గడిచిన ఐదేళ్ల కాలంలో అరాచకపాలన సాగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సరిదిద్దుకుంటూ ముందుకువెళుతున్నాం. సూపర్ సిక్స్‌ను సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకే సీఎం చంద్రబాబు ప్రణాళిక రూపొందిస్తున్నారని తెలిపారు. ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్‌ను స్పీడ్ అప్ డూయింగ్ బిజినెస్‌గా మార్చి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలకు చేసిందేమీ లేదు. అందుకే వారికి 11 సీట్లతో కూడిన క్రికెట్ టీంను ప్రజలు అందించారని ఎద్దేవా చేశారు.

### నేటి తరానికి దార్శనికుడు

**- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



చంద్రబాబు నేటి తరానికి దార్శనికుడు. తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో అత్యధిక కాలం సీఎంగా తెలుగుజాతి ఐక్యత, ఉన్నతి కోసం ఎంతో కృషి చేశారు. రాష్ట్రంలో యువత దేశ, విదేశాల్లో ఎక్కడ ఉన్నా ముందు వరుసలో ఉన్నారంటే అది చంద్ర బాబు ముందుచూపుతోనే సాధ్యమైంది. చంద్రబాబు తీసుకున్న ప్రతి అడుగు భావితరాలకు మంచి భవిష్యత్తును ఇచ్చిందని కొనియాడారు. జగన్ అండ్ కో చేస్తున్న విషప్రచారాన్ని ప్రజలు నమ్మి మోసపోవద్దు. పోలవరాన్ని కూటమి ప్రభుత్వం రానున్న రెండు, రెండున్నర ఏళ్ల కాలంలో పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తుందని తెలిపారు. 2029, 2034 ఎన్నికల్లో విజయం మనదేనని ఆకాంక్షించారు.

### చరిత్రలో నిలిచిపోతారు

**- ఎమ్మెల్సీ అశోక్‌బాబు**



భారతదేశ రాజకీయ చరిత్రలో ఎన్టీఆర్ పేరులా.. చంద్రబాబు పేరు కూడా సువర్ణాక్షరా లతో నిలుస్తుంది. చంద్రబాబు సహనం, కష్టపడే మనసత్వం, విజన్‌లతో రాష్ట్రాభివృద్ధికి పాటు పడుతున్నారు. 1995-99 మధ్యకాలంలో చంద్రబాబు చేసిన పునాదులే ఈ రోజు తెలంగాణకు మంచి ఫలాలను అందిస్తుంది. ఎన్ని ఇబ్బందులు ఎదురొచ్చినా ఆత్మవిశ్వాసంతో నిలబడటం చంద్రబాబు నైజం. కష్టాలను అవకాశాలుగా మలుచుకొని విజయం దిశగా చంద్రబాబు అడుగులు వేస్తారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు గెలిచి ఉంటే ఆంధ్ర రాష్ట్ర స్థాయి ఎక్కడో ఉండేది. వైసీపీ గెలిచి రాష్ట్రంలో ఈ వ్యవస్థలను నాశనం చేసింది. చంద్ర బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళుతున్నారు. ఆయన జీవితాంతం ముఖ్యమంత్రిగానే కొనసాగాలని ఆకాంక్షించారు.

### రాష్ట్ర శ్రేయస్సే ముఖ్యం

**- గోనుగుంట్ల కోటేశ్వరరావు**



చంద్రబాబు మొదటిసారిగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు గడిచాయి. ఆయన రాష్ట్ర శ్రేయస్సు కోసమే పనిచేస్తారు. రాష్ట్రం కోసం విజన్‌తో పనిచేశారు. అవిశ్రాంతంగా పనిచేస్తూ తెలుగువారిని అగ్రస్థానానికి తీసుకువెళ్లడానికి ఆయన జీవితాన్ని అంకితం చేశా రు. విజన్ 2020 ప్రవేశపెట్టినప్పుడు ఎన్నో మాటలు అన్నారు. వారికి సమాధానంగా నేడు హైదరాబాద్ అభివృద్ధి నిదర్శనమని గుర్తుచేశారు.

# ప్రతీ ఒక్కరూ తల్లితండ్రుల పేరుమీద మొక్కలు నాటాలి

- నాటిన మొక్కలు వృక్షాలయ్యేవరకు సంరక్షించాలి
- నూజివీడులో మినీ జూ, ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదనలు
- వనమహోత్సవంలో మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు /ఏలూరు(చైతన్యరథం): ప్రతీ ఒక్కరూ తమ తల్లితండ్రుల పేరుమీద రెండు మొక్కలు నాటాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా నూజివీడు మండలం బత్తులవారిగూడెం లోని నగరవనంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన వనమహోత్సవ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారథి మాట్లాడుతూ తల్లితండ్రులు మనకి జన్మనిస్తే చెట్లు మనం బతికేందుకు ప్రాణవాయువును ఇస్తున్నాయని, ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ తల్లితండ్రుల పేరుమీద రెండు మొక్కలను నాటడంతో పాటు మన తల్లితండ్రులను ఎంత ఆదరణగా చూసి సంరక్షించుకుంటామో అదేవిధంగా నాటిన మొక్కలు వృక్షాలు అయ్యేవరకు పరిరక్షించాలన్నారు. అడవుల పెంపకం, పర్యావరణ, సహజవనరుల పరిరక్షణకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.



నూజివీడులో మినీ జూ (జంతుప్రదర్శనశాల) ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని మంత్రి పార్థసారథి చెప్పారు. నూజివీడు నియోజకవర్గంలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉందని, ఎంతో అహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, ఈ ప్రాంతంలో చెట్లను మరింత పెంచి ఎకో టూరిజంను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా నగరవనంలో కూడా పిల్లలతో వచ్చి ప్రజలు సరదాగా గడిపే వాతావరణం ఏర్పాటుచేయాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులను అందించేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా పలు పారిశ్రామిక సంస్థలు సిద్ధంగా ఉన్నాయని, ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల ని మంత్రి కోరారు. నూజివీడు నియోజకవర్గంలోని అటవీ భూములకు సరైన సరిహద్దులు లేని కారణంగా అటవీ శాఖాధికారులకు, రైతులకు తరచూ తగాదాలు ఏర్పడుతున్నాయని, అధికారులు వెంటనే అటవీ ప్రాంతానికి కచ్చితమైన సరిహద్దులు నిర్ణయించి కంచెలు వేయాలని మంత్రి సూచించారు. ఆర్ ఐ ఎఫ్ ఆర్ భూములలో సంబంధిత రైతులు బోర్లు వేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని అధికారులను మంత్రి కోరారు.

ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్ర దామా ప్రస్తుత వర్షాకాలం మొక్కలు నాటేందుకు సరైన సమయమని, కార్తీక మాసంలోగా ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా జిల్లాలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ మహాయజ్ఞమని, దీనిలో ప్రతీ ఒక్కరూ పాలుపంచుకుని భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందిద్దామన్నారు. గత ప్రభుత్వం చెట్లు నరకడమే పనిగా పెట్టుకున్నారని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు వన మహోత్సవం పేరుతో ఊరూరా వనాలు పెంచుతున్నారన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 10 లక్షల మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. శుక్రవారం ఒక్కరోజే లక్ష మొక్కలు నాటుతున్నామన్నారు. జిల్లాలో 3 పులులు గుర్తించామని, పాపికొండలులో "పులుల అభయారణ్యం" ఏర్పాటుచేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు.

ఈ సందర్భంగా వన మహోత్సవంపై ముద్రించిన గోడ పత్రికను మంత్రి విడుదల చేశారు. అధికారులకు, ప్రజలకు, విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రికి, ముఖ్యఅతిథులకు కొల్లేరు పక్షులతో ముద్రించిన జ్ఞాపికలను బహూకరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, మొక్కలను నాటి సంరక్షిస్తామని సభికులచే మంత్రి ప్రతిజ్ఞ చేయించారు.

# గిరిజన గ్రామాల్లో మళ్లీ వెలుగులు

- ❑ చంద్రబాబు రాకతో గాడిన పడిన అభివృద్ధి
- ❑ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వరప్రసాద్




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గిరిజనాభి వృద్ధికి విశేష కృషి చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ అన్నారు. గత దుర్మార్గ వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన విధ్వంసాలు, అరాచకాలతో బలహీనపడిన గ్రామాభివృద్ధి నేడు చంద్రబాబు ప్రభుత్వం రాకతో గాడిన పడిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క గ్రామ సభ కూడా రాష్ట్రంలో నిర్వహించలేదు. దీంతో ఆయా గ్రామాలలో సమస్యలు బయటపడకపోవడంతో ఆయా సమస్యల పరిష్కారానికి వీలు లేకుండా పోయిందన్నారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అప్పటి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన లోకేష్ గ్రామీణాభివృద్ధికి అసలైన నిర్వచనం పలికారు. గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించి దేశంలోనే విశేష స్థానం సంపాదించారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలతో గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ గిరిజన ప్రజల మన్ననలు పొందారు. తాగునీటి సమస్యను తీర్చడానికి అనేక కార్యక్రమాలను రూపొందించారు. అన్ని గ్రామాలకు మంచినీటి సదుపాయం కల్పించే లక్ష్యంతో పలు పథకాలు అమలు చేశారు. దుర్మార్గ వైసీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లలో ఏనాడూ సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇటువంటి కార్యక్రమాలను చేపట్టలేదు. ఆనాడు లోకేష్ కృషి వల్ల రాష్ట్రంలో 12,918 గ్రామపంచాయతీలు ఉండగా నూరు శాతం మేర ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. సుమారు 12000 కిలోమీటర్లు పైగానే గ్రామాల్లో రోడ్లు వేయించి మౌలికవసతుల మెరుగుదలకు అనేక చర్యలు తీసుకున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, పంచాయతీ కార్యాలయాలు, చెరువుల నిర్మాణాలు, మొక్కల పెంపకం, అంగన్వాడీ భవనాల నిర్మాణాలు చేపట్టి గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు నింపారు. ఉపాధి హామీ నిధులను పక్కదోవ పట్టించి గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేశాడు. గ్రామాల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు వేస్తే.. కరెంట్ బిల్లు చార్జీలు అంటూ రాష్ట్ర ఖాతాల్లో జమ చేసుకొని గ్రామాల అభివృద్ధిని అడ్డుకున్నారు. కానీ, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉపాధి హామీ నిధులను గ్రామాల అభివృద్ధికి కేటాయించి గ్రామ ప్రజల జీవితాలలో వెలుగులు నింపారు. అనేక విధాలుగా గత వైసీపీ ప్రభుత్వంలో దేశానికి పట్టుకొమ్మలు లాంటి గ్రామాల్లో అభివృద్ధిని నిర్వీర్యం చేస్తూ జగన్ రెడ్డి వికృత చేష్టలు చేస్తే చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాకతో గ్రామాలు జవసత్వాలు నింపుకుంటున్నాయి. రాబోయే కాలంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలతో పాటుగా గిరిజన గ్రామాలు సైతం దేశంలోనే అగ్రస్థానంలో నిలవబోతున్నాయని కొండారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మొక్కలు నాటడం అందరి బాధ్యత

*- వనమహోత్సవంలో మంత్రి సవిత*

పెనుకొండ(చైతన్యరథం): పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత అన్నారు. శుక్రవారం వనమహోత్సవంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని సామాజిక అటవీ వన విభాగం ఆధ్వర్యంలో పులేకులమ్మ గుడి సమీపాన మంత్రి చెట్లు నాటారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 శాతం పచ్చదనం పెంచి, అడవులను పెంచి, రాబోయే తరాలకు మంచి గాలి, నీడ అందించాలన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపడుతున్నా మన్నారు. సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొక్కలు నాటాలని చెప్పారు. వాతావరణ సమతుల్యత లేక కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడుతుంటే, కొన్ని ప్రాంతాల్లో పడటం లేదన్నారు. అందుకే ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 21 శాతం మాత్రమే పచ్చదనం ఉందని మొక్కలు నాటే కార్యక్రమంతో దానిని 50 శాతానికి పెంచుకోవాలని, అందరూ మొక్కలు నాటేందుకు పూర్తి స్థాయిలో బాధ్యత తీసుకోవాలని హితవు పలికారు. ప్రతీ ఒక్కరూ పుట్టిన రోజు, పెళ్లి రోజు, తదితర కార్యక్రమాలకు మొక్కలు నాటాలన్నారు. కార్తీకమాసం వనసమారాధన వరకు జరిగే ఈ వన మహోత్సవం కార్యక్రమంలో దేశీయ జాతుల మొక్కలను, అందరికీ మేలు చేసే మొక్కలను విరివిగా పెంచుదామన్నారు. పదిమందికి నీడనిస్తూ, వాటి ఉత్పత్తులను పంచే మొక్కలను నాటుకుందాం. పులెకమ్మ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఐదు హెక్టార్ల స్థలంలో యోగా సెంటర్, ఫుడ్ కోర్టు,



థీమ్ పార్కు దాదాపు రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామన్నారు. అడవి జంతువుల నుండి ప్రజలకు ఈ పార్కులో రక్షణ ఉంటుందని, కుటుంబ సమేతంగా ఈ థీమ్ పార్కులో అందరు సరదాగా గడపవచ్చు నన్నారు. ఈ పార్కు 2025 మార్చి నాటికి అందుబాటులో ఉంటుంద న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక అటవీ మన విభాగం ఆధ్వర్యంలో 25 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నవంబరు వరకు జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లోను మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. విద్యార్థులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఆ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక అమలుపై నిత్యం సమీక్షించాలి

- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో గనులశాఖ ముఖ్య కార్యదర్శి మీనా
- జిల్లా స్థాయి కమాండ్ కంట్రోల్ కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలి
- పట్టా భూముల నుండి ఇసుక సేకరణకు త్వరలో జీఓ




అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ ప్రాధాన్యతల కు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ఉచిత ఇసుక పంపిణీ విషయంలో రోజువారీ సమీక్షలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకో వాలని గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. వర్షాకాలం వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే, తరువాతి కాలంలో ఇసుక లభ్యత పెరుగుతుందన్నారు. అమలులో ఉన్న ఉచిత ఇసుక విధానం, సెప్టెంబర్ 11తేదీ నుండి రానున్న నూతన విధానంపై ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాలతో శుక్రవారం జిల్లా కలెక్టర్లతో సచివాలయం నుండి మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గనుల శాఖ సంచా లకుడు ప్రవీణ్ కుమార్ ఇబ్రహీంపట్నం కమిషనరేట్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్ తరహాలోనే జిల్లా స్థాయిలో కూడా జిల్లా స్థాయి కేంద్రాలను తక్షణ మే ఏర్పాటు చేయాలని మీనా ఆదేశించారు. కలెక్టర్లు ఎటువంటి రాజకీయ వత్తిడులకు లోనుకావలసిన అవసరం లేదనే విషయాన్ని ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా చెప్పారన్నారు. పట్టా భూముల నుండి ఇసుక సేకరణకు త్వరలోనే జీఓ ఇవ్వనున్నామని, రవాణ చార్జీలు మిన హాయించి రాష్ట్ర వ్యాప్తంగా ఏకీకృత ధర అమలులో ఉండేలా ప్రయత్నిస్తున్నామన్నారు. ఆన్‌లైన్ విధానంలో ఇసుక బుకింగ్ ప్రక్రియ ద్వారా ఎవరికి వారు తమ ఇంటి నుండే బుక్ చేసుకుని, జీపీఎస్ విధానంలో తమ వాహనం లోకేషన్‌ను కూడా తెలుసుకోవచ్చన్నా రు. ఆన్ లైన్ విధానం పట్ల అవగాహన లేని గ్రామీణప్రాంతాల వారి కోసం సచివాలయంలో శిక్షణ పొందిన ఉద్యోగి అందుబాటులో ఉంటారన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు ఇసుక లభ్యత, ధరలపై నిత్యం మీడియాకు బులెటిన్ విడుదల చేయాలని మీనా ఆదేశించారు. జిల్లా స్థాయి వ్యవహారాలకు జాయింట్ కలెక్టర్ ను బాధ్యునిగా చేస్తామన్నారు.

గనుల శాఖ సంచాలకుడు, ఏపీఎండీసీ ఎండి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో అందుబాటులోకి రానున్న శాండ్ పోర్టల్ విభిన్న అంశాలకు మార్గనిర్దేశకత్వం వహిస్తుందన్నారు. సమస్త సమాచారాన్ని దానిలో అందుబాటులో ఉంచుతామన్నారు. రవాణా వాహనాల ఎంపానల్‌మెంట్ ను వేగంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రతి రోజు ఇసుక పరిస్థితిపై సమీక్ష చేస్తున్నారని, సీఎం ఆకాంక్షల మేరకు పనిచేయవలసి ఉందన్నారు. ఇసుక రవాణా విషయంలో వంద శాతం వినియోగదారులు సంతృప్తిని వ్యక్తం చేయటమే ధ్యేయంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. థర్డ్ పార్టీ ఫీడ్ బ్యాక్‌ను కూడా తీసుకుంటున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆయా జిల్లాల కలెక్టర్లు, గనుల శాఖ రాష్ట్ర స్థాయి అధికారులు, ఎడిలు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు పరిటాల రవీంద్ర



◆నివాళులర్పించిన ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్

◆వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు

◆అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు



రాప్తాడు (చైతన్యరథం): మాజీ మంత్రి, టీడీపీ నేత పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్ వద్ద పెద్ద ఎత్తున జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ తమ కుటుంబ సభ్యులతో కలసి పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో వెంకటాపురంలో సందడి వాతావరణం కనిపించారు. ఈసందర్భంగా పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ... రవి చనిపోయి ఇన్నేళ్లు అయినా ప్రజలు మాత్రం ఆయన్ని గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ప్రతి జయంతి, వర్ధంతికి పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారన్నారు. రవి ఆశయాలను శ్రీరామ్ కొనసాగిస్తారని సునీత అన్నారు. అలాగే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. రవి చేపట్టిన సేవా కార్యక్రమాలు భవిష్యత్ లో కూడా కొనసాగుతాయని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.

**సేవా కార్యక్రమాలు విరాళాలు**

పరిటాల జయంతి సందర్భంగా అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు. పరిటాల రవీంద్ర సోదరి ఉష. ఘాట్ వద్ద మిఠాయిలు పంపిణీ చేయగా, పరిటాల కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. గంగంపల్లి రెసిడెన్షియల్ స్కూల్ సెంటర్ వద్ద గరుత్మంతుని విగ్రహం ప్రారంభించారు. ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులకు 580 స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ రామమూర్తినాయుడు 50వేల వ్యయంతో బీరువా, త్రాగునీటి ఫ్రిజ్ అందజేశారు. మాజీ ఎంపిపి రంగయ్య సొంత నిధులతో బీరువా, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. వెంకటాపురంలోని ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర చేతుల మీదుగా స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అనంతపురం రూరల్ మండల టీడీపీ కన్వీనర్ జింకా సూర్యనారాయణ 50వేలు, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్ 10వేలు, ముకుంద నాయుడు 10వేలు, ధర్మవరం రాయపాటి శివ 5వేలు, గంటాపురం జగ్గు 10వేలు, పాపంపేట రత్నమోహన్ 15వేలు చొప్పున పాఠశాలకు విరాళాలు అందజేశారు. పాపిరెడ్డిపల్లి శంకర్ పెద్ద స్టవ్ లను పాఠశాలకు అందించారు.

# రైతుల ఆదాయం పెరగాలి

◆నకిలీ విత్తనాల విక్రేతలపై చర్యలు తీసుకోండి

◆కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని

◆వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష



గుంటూరు (చైతన్యరథం): 'రైతులకు ఆదాయ వనరులు పెంచే విధంగా వారిని చైతన్యవంతం చేయండి. కమర్షియల్ క్రాప్స్ పై అవగాహన పెంచి రైతులను ప్రోత్సహించండి.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం గుంటూరులోని ఎంపీ కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ... ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ప్రభుత్వపరంగా అందే సేవల్లో ఎలాంటి లోపం ఉండకూడదని స్పష్టం చేశారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. రైతులకు పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, వారి ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. పంటలకు సాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, చీడపీడలపై రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎరువుల కొరత సమస్యను అధికారులు పెమ్మసాని దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**ప్రతీ వారం కమిటీ రివ్యూ జరగాలి**

గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కోసం ప్రతి వారం హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించి పురోగతిపై నివేదిక సిద్ధం చేయాలి. ప్రభుత్వాస్పత్రిలోకి బయట వ్యక్తుల వాహనాలను అనుమతించవద్దు. తద్వారా ఆస్పత్రిలో ట్రాఫిక్ సమస్యను కొంత మేర నియంత్రించవచ్చు.' అని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని ఎంపీ కార్యాలయంలో హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ(హెచ్ఏసీ)తో ఆయన రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇన్ఫెక్షన్ రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీని కోసం పేషెంట్ తోపాటు ఒకరు, ఎమర్జెన్సీ అయితే ఇద్దరిని మాత్రమే అనుమతిస్తే ఇన్ఫెక్షన్స్ ను నియంత్రించే అవకాశం ఉంటుందని చెప్పారు. నర్సింగ్ కాలేజీలోని విద్యార్థులను జీజీహెచ్ లో వలంటీర్లుగా తీసుకొని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో దళారులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ సమయంలోనైనా రోగులకు మెరుగైన సేవలు అందించాలని, వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

◆మధ్యాహ్న భోజనం రుచి చూచిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): కృష్ణంశెట్టిపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం, పాఠశాలలోని విద్యార్థులను కలిసి పాఠశాలలో సదుపాయాలు, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఎలక్ట్రికల్ సప్లై లైన్ ఉండటం వలన విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని పాఠశాల సిబ్బంది తెలియచేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడ ఉన్నటువంటి ఎలక్ట్రికల్ సప్లై లైన్‌ను పాఠశాల ప్రాంగణం బయటకు మార్చాలని సంబంధిత ఎలక్ట్రికల్ ఏఈని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ముత్తుముల మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల అభివృద్ధికి ఎటువంటి సహకారం అవసరమైన తన దృష్టికి తీసుకొని రావాలని, తాను ఏ క్షణమైన పాఠశాలలను సందర్శించవచ్చునని ప్రతీ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం అందించాలని, పాఠశాలల్లో విద్యార్థులకు ఏ సమస్య ఉన్న తనకు ఫోన్ ద్వారా తెలియచేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, మండల ఎం.ఈ.ఓ లు కావడి వెంకటేశ్వర్లు, జింకా వెంకటేశ్వర్లు, డి.ఎఫ్.ఓ వై.వీ. నరసింహా రావు, పాఠశాల హెడ్మాస్టర్ మంజూరేఖ, స్కూల్ కమిటీ చైర్మన్ కమ్మగాని వెంకట సుబ్బయ్య, మరియు స్థానిక నాయకులు ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడదాం

◆ప్రజలకు ఎమ్మెల్యే నసీర్ పిలుపు

గుంటూరు (చైతన్యరథం): పల్లెలు, పట్టణాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడదామని ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లచెరువు వాకింగ్ ట్రాక్ లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పాల్గొని మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని మీరు నాటిన ఆ ఒక్క మొక్కే మీ భావితరాల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని సూచించారు. నేడు పట్టణాలలో చెట్లను కొట్టేసి భవనాలు నిర్మిస్తున్నారని చెట్లు తగ్గిపోవడంతో కాలుష్యం పెరిగిపోతుందని కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టుపక్కల ఒక చెట్టు నాటి కాలుష్యాన్ని అరికట్టి ప్రకృతిని కాపాడుదామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం లో ప్రతి ఒక్కరం భాగస్వాములై మొక్కలు పర్యావరణాన్ని కాపాడుదామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల జ్యోతి,మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య, వేముల శీను, ఆంజనేయ ప్రసాద్, చౌదరి శ్రీను, మల్లంపూడి శ్రీనివాస్, వంగర ఏడుకొండలు, మల్లికార్జున్, వేమారెడ్డి,ఈ ఈ కోటేశ్వరరావు, తదితర అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన నేత పరిటాల

◆మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నివాళి



మైలవరం (చైతన్యరథం): దివంగత పరిటాల రవీంద్ర ఒక నిప్పుకణిక అని, ఆయన బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం గొల్లపూడి కార్యాలయంలో పరిటాల రవీంద్ర జయంతిని పురస్కరించుకొని స్థానిక నేతలతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేదల కోసం కష్టపడిన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. నమ్మినవారి కోసం నిలబడే ప్రజానేతగా ప్రజల గుండెల్లో పరిటాల రవీంద్ర శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. సీమ నేలపై బడుగు బలహీన వర్గాల కోసం గర్జించారు.. పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించాలన్న తపనతో జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారన్నారు. ఫ్యాక్షన్ నిర్మూలన కోసం రాజీ లేని పోరు సాగించి, ఆ ఆశయ సాధనలోనే బలై పోయిన నేత అని ఈ సందర్భంగా గుర్తు చేసారు.

